11th వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక | PEN POWER TELUGU DAILY | ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 38 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం శనివారం 20 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 38 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM SAT 20 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

# ఆ రెండు నగరాల్లో మెట్రో రైలు సేవలు అత్యంత ఆవశ్యకం

## కేంద్రమంత్రి ఖట్టర్ కు సీఎం చంద్రబాబు విజ్ఞప్తి

- కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి ఖట్టర్‌తో సీఎం చంద్రబాబు భేటీ
- విశాఖ, విజయవాడ మెట్రో ప్రాజెక్టులపై కీలక చర్చ
- మెట్రో ప్రాజెక్టులను వెంటనే ఆమోదించాలని విజ్ఞప్తి
- కేంద్రానికి సవరించిన డీపీఆర్‌లు పంపినట్టు వెల్లడి



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీ పర్యటనలో భాగంగా రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులపై దృష్టి సారించారు. ఇందులో భాగంగా, శుక్రవారం కేంద్ర గృహ నిర్మాణం, పట్టణాభివృద్ధి వ్యవహారాల శాఖ మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో సమావేశమయ్యారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడలలో మెట్రో రైలు ప్రాజెక్టులను వెంటనే ఆమోదించాలని కేంద్ర మంత్రిని కోరారు. ఈ రెండు నగరాల్లో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని మెట్రో రైలు సేవలు అత్యంత ఆవశ్యకమని చంద్రబాబు మంత్రికి వివరించారు. మెట్రో ప్రాజెక్టులకు సంబంధించి సవరించిన సమగ్ర ప్రాజెక్టు నివేదికలను (డీపీఆర్) ఇప్పటికే కేంద్ర ప్రభుత్వ పరిశీలనకు పంపినట్లు ఆయన తెలిపారు.

ఈ డీపీఆర్‌లను క్షుణ్ణంగా పరిశీలించి, వీలైనంత త్వరగా అనుమతులు మంజూరు చేయాలని చంద్రబాబు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో పట్టణ రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఈ ప్రాజెక్టులు ఎంతో దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. కేంద్ర మంత్రి దీనిపై సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది.

# బెట్టింగ్ యాప్స్ కేసు...

## క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ



- అక్రమ బెట్టింగ్ యాప్ కేసులో పలువురు ప్రముఖుల ఆస్తులు జప్తు
- మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులను అటాచ్ చేసిన ఈడీ
- నటుడు సోనూ సూద్, మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులు కూడా సీజ్
- రూ.1000 కోట్లకు పైగా విలువైన 1%ఇ-ఎవ్% మనీలాండరింగ్ కేసులో చర్యలు

వివరాలు 2లో..

# వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను:

## మోదీ సహా ఎంపీలతో ప్రియాంక గాంధీ చర్చ



- సమావేశాలు ముగిసిన అనంతరం ఎంపీలకు స్పీకర్ తేనీటి విందు
- ఆ మూలిక వల్ల తనకు అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయన్న ప్రియాంక
- వీబీ-జీ రామ్ జీ బిల్లును అర్ధరాత్రి ఆమోదించడంపై ఎంపీల ప్రశ్న
- ప్రతిపక్షాల గొంతులు అలసిపోవద్దని తాను కోరుకున్నానని మోదీ సరదా వ్యాఖ్య

వివరాలు 2లో..

# ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

- చట్టాన్ని ఉల్లంఘించిన వారిని వదిలిపెట్టబోమని లోకేశ్ హెచ్చరిక
- టీడీపీలో 'అలక' అనే జబ్బు ఉందని వ్యాఖ్య
- గత ప్రభుత్వంలో తమ నేతలను తీవ్రంగా వేధించారని ఆరోపణ
- కార్యకర్తల త్యాగాల వల్లే 164 సీట్లు వచ్చాయని స్పష్టీకరణ



పెన్ పవర్ డెస్క్:చట్టాన్ని ఉల్లంఘించి గతంలో అక్రమాలకు పాల్పడిన వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని, ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో తనకు బాగా తెలుసని ఏపీ మంత్రి నారా లోకేశ్ హెచ్చరించారు. ఈరోజు రాజమండ్రిలో జరిగిన టీడీపీ కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా లోకేశ్ మాట్లాడుతూ.. టీడీపీని భూస్థాపితం చేస్తామన్న వారి కలలు నెరవేరలేదని, ఎన్టీఆర్ స్థాపించిన ఈ పార్టీ మరో వందేళ్లు బలంగా నిలబడుతుందని ధీమా వ్యక్తం చేశారు. టీడీపీలో

వివరాలు 2లో..

# హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ...

## నెల్లూరు బీపీసీఎల్ ప్రాజెక్టు శంకుస్థాపనకు ఆహ్వానం

- కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ
- నెల్లూరు బీపీసీఎల్ రిఫైనరీ శంకుస్థాపనకు ఆహ్వానం
- రూ. 96,862 కోట్ల భారీ పెట్టుబడితో ప్రాజెక్ట్ ఏర్పాటు
- ఇప్పటికే 6,000 ఎకరాలు కేటాయించిన రాష్ట్ర ప్రభుత్వం
- ప్రాజెక్ట్‌తో భారీగా ఉద్యోగావకాశాలు లభిస్తాయని వెల్లడి



వివరాలు 2లో..

# ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం

- జగన్ బెదిరింపు రాజకీయాలు చేస్తున్నారన్న గంటా
- చంద్రబాబుపై ఏకవచన ప్రయోగంపై తీవ్ర అభ్యంతరకరమని వ్యాఖ్యలు
- రుషికొండ ప్యాలెస్ ఖర్చుపై జగన్ అసత్యాలు చెబుతున్నారని ఆరోపణ
- ప్రజాధనం దుర్వినియోగం చేసి గొప్పలు చెప్పుకుంటున్నారని విమర్శలు



వివరాలు 2లో..

# బంగ్లాదేశ్‌లో దారుణం..

## హిందూ యువకుడిని కొట్టి చంపి, దహనం చేసిన అల్లరిమూక



- బంగ్లాదేశ్ వ్యాప్తంగా కొనసాగుతున్న హింసాత్మక ఘటనలు
- దైవదూషణ ఆరోపణలతో హిందూ యువకుడి హత్య
- మమతా బెనర్జీపై బీజేపీ తీవ్ర వ్యాఖ్యలు

పెన్ పవర్ డెస్క్:బంగ్లాదేశ్‌లో దారుణ ఘటన చోటుచేసుకుంది. దైవదూషణకు పాల్పడ్డాడన్న ఆరోపణలతో దీపు చంద్ర దాస్ అనే హిందూ యువకుడిని అల్లరిమూక అత్యంత కిరాతకంగా కొట్టి చంపింది. అనంతరం అతని మృతదేహాన్ని ఓ చెట్టుకు కట్టేసి నిప్పంటించింది. మైమెన్‌సింగ్ జిల్లాలోని భలుకా ప్రాంతంలో జరిగిన ఈ అమానుష ఘటనకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో తీవ్ర కలకలం రేగింది. వివరాల్లోకి వెళితే... భలుకా ప్రాంతంలో నివాసముంటున్న దీపు చంద్ర దాస్ స్థానికంగా ఓ గార్మెంట్ ఫ్యాక్టరీలో పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి మహమ్మద్ ప్రవక్తపై అతడు అనుచిత వ్యాఖ్యలు చేశాడనే ఆరోపణలు వ్యాపించాయి. దీంతో ఎలాంటి విచారణ చేపట్టకుండానే,

వివరాలు 2లో..

# 9 మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ వన్ టు వన్ సమావేశాలు

- జనసేన ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమీక్ష సమావేశాలు
- నియోజకవర్గాల అభివృద్ధి, సమస్యలపై ప్రధానంగా చర్చ
- 9 మంది శాసనసభ్యులతో ముఖాముఖి భేటీలు
- మండలి బుద్ధ ప్రసాద్‌తో మొదలైన సమావేశాల పరంపర

వివరాలు 2లో..



# గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేసిన ట్రంప్..

## కాల్పుల ఘటనతో సంచలన నిర్ణయం

- వలస విధానంపై ట్రంప్ మరో కఠిన వైఖరి
- అమెరికాలో గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమాన్ని నిలిపివేసిన ట్రంప్
- చాలా కాలంగా గ్రీన్ కార్డ్ లాటరీని వ్యతిరేకిస్తున్న ట్రంప్

పెన్ పవర్ డెస్క్:వలస విధానంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. బ్రౌన్, ఎంఐటీ యూనివర్సిటీల్లో కాల్పులకు పాల్పడిన నిందితుడు లాటరీ వీసా ద్వారానే దేశంలోకి ప్రవేశించాడని

వివరాలు 2లో..



# అద్భుతమైన వార్తను పంచుకున్నారు...

## ఆనంద్ మహీంద్రాకు థ్యాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబు



- అంతర్జాతీయంగా సత్తా చాటుతున్న మన అరకు కాఫీ
- నానోలాట్ సిరీస్ పేరుతో ప్రత్యేక కాఫీ.. కిలో ధర రూ. 10,000
- ఆన్‌లైన్‌లో విడుదలైన గంటల వ్యవధిలోనే పూర్తి అమ్మకాలు
- నాంది ఫౌండేషన్ 25 ఏళ్ల కృషి ఫలితమే ఈ విజయమన్న ఆనంద్ మహీంద్రా
- ప్రత్యేక అభినందనలు తెలిపిన సీఎం చంద్రబాబు

వివరాలు 2లో..

# ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి




- హైదరాబాద్‌లో పీఎస్‌సీ చైర్మన్ల జాతీయ సదస్సును ప్రారంభించిన రాష్ట్రపతి ముర్ము
- నైపుణ్యం లేకపోయినా శిక్షణతో మెరుగుపరచవచ్చు, నిజాయతీ లోపిస్తే కష్టమని వ్యాఖ్యలు
- అణగారిన వర్గాలకు సేవ చేయాలనే దృక్పథం అభ్యర్థుల్లో ఉండాలని సూచన

వివరాలు 2లో..

# కొడాలి నానికి షాక్..

## క్రికెట్ బెట్టింగ్‌లో పట్టుబడ్డ ప్రధాన అనుచరుడు

- మాజీ మంత్రి కొడాలి నాని ప్రధాన అనుచరుడు వినోద్ అరెస్ట్
- ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్ ఆడుతుండగా పట్టుకున్న పోలీసులు
- వినోద్ నుంచి రూ.50 వేలు, సెల్‌ఫోన్ స్వాధీనం
- గతంలో పేకాట శిబిరాలు నడిపినట్లు పోలీసుల గుర్తింపు
- కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న గుడివాడ పోలీసులు

వివరాలు 2లో..






# కమలంతో కయ్యం... జగన్ సిద్ధమేనా ?

వ్యవహారం అటు తిరిగి ఇటు తిరిగి బీజేపీతో వైసీపీ యుద్ధం అన్నట్లుగా మారుతోంది. ఏపీలో మెడికల్ కాలేజీల వ్యవహారంలో వైసీపీ మొదటి నుంచి బిగ్ సౌండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైవేట్ కి ఈ కళాశాలలను అప్పగిస్తున్నారు అని వైసీపీ గట్టిగా మాట్లాడుతోంది, విద్యా వైద్యం ప్రైవేట్ పరం చేస్తున్నారు అని అంటోంది. దీని వల్ల పేదలు పూర్తిగా నష్టపోతారు అని వాదిస్తోంది. ఇక కోటి సంతకాల పేరుతో దీని మీద వైసీపీ పెద్ద ఎత్తున ఉద్యమించింది. ఈ కోటి సంతకాలను తీసుకుని వెళ్ళి గవర్నర్ కి వినతిపత్రం అందించింది. ఈ సందర్భంగా జగన్ చేసిన వ్యాఖ్యలు సంచలనం రేపాయి.

**జైలులో పెడతా అంటూ :**
జగన్ మెడికల్ కాలేజీలను ప్రైవేట్ పరం చేస్తున్న విషయంలో కూటమి ప్రభుత్వం మీద ఫైర్ అవుతున్నారు. ఆయన నేరుగా చంద్రబాబు నే టార్గెట్ చేస్తున్నారు. ఈ విషయంలో ఇతర పార్టీలను ఆయన అనడం లేదు, ఇక ఆయన ప్రెస్ మీట్ లో మాట్లాడుతూ ప్రైవేట్ మెడికల్ కాలేజీలుగా మారుస్తున్న విషయంలో ఎవరెవరు ఉన్నారో వారిని అందరినీ కూడా తాము అధికారంలోకి వస్తే జైలులో పెడతామని సంచలన ప్రకటన చేశారు. అయితే ఆయన మాటలకు టీడీపీ నుంచి ఎటూ రియాక్షన్ ఉంటుంది. కానీ బీజేపీ నుంచి స్ట్రాంగ్ రియాక్షన్ వచ్చింది. అది కూడా కూటమిలో మంత్రిగా ఉన్న సత్యకుమార్ యాదవ్. నిజమే ఆయన రియాక్ట్ కావాల్సిందే. ఎందుకంటే ఆయనే ఆ శాఖను చూస్తున్నారు, పైగా వైద్య ఆరోగ్య మంత్రిగా ఉంటూ ప్రభుత్వం మెడికల్ కాలేజీలను పీపీపీ విధానంలో ఇవ్వడం వల్ల ఏపీకి మేలు జరుగుతుందని ఆయన చాలా స్పష్టంగా చెబుతున్నారు.

**దమ్ముంటే జైలులో పెట్టు :**
వైసీపీకి ఊహించని విధంగా బీజేపీ నుంచి ఘాటైన రియాక్షన్ వచ్చింది. మంత్రి సత్యకుమార్ యాదవ్ జగన్ చేసిన ప్రకటన మీద మాట్లాడుతూ దమ్ముంటే తనను అరెస్టు చేయమని భారీ సవాల్ నే చేశారు. మెడికల్ కాలేజీలను సొంతం చేసుకున్న వారిని అధికారంలోకి వచ్చిన రెండు నెలలలో పంపుతాను అంటున్న జగన్ ముందు తనను జైలులో పెట్టించాలని సత్యకుమార్ యాదవ్ దీని మీద మాట్లాడుతూ ఫైర్ అయ్యారు జగన్ వి బెదిరింపు రాజకీయాలు అని ఆయన మండిపడ్డారు. ఇది ఆటవిక మనస్తత్వానికి నిదర్శనం అని అన్నారు.

**పీపీఏతోనే మేలు :**
తాము పేదలకు మరింత తొందరగా విద్య వైద్యం అందించాలన్న ఉద్దేశ్యంతోనే పీపీపీ మోడల్ లో వెళ్తున్నామని ఆయన చెప్పుకొచ్చారు. అయితే జగన్ మాత్రం పీపీ విధానంలో ఆసుపత్రులు కళాశాలలు నిర్మాణం చేయడానికి ముందుకు వచ్చే సంస్థలను వ్యక్తులను జైలుకు పంపిస్తామని చెప్పడమేంటి అని ఆయన ప్రశ్నించారు. జగన్ వారిని జైలుకు పంపించలేరు సరికదా తల వెంట్రుక సైతం పీకలేరని ఆయన అన్నారు.

**ముందు మీ జైలు చూసుకోండి :**
జగన్ అవినీతికి సంబంధిని దాదాపుగా ముప్పయి దాకా కేసులు ఉన్నాయని ఆయన తాను జైలుకు పోకుండా చూసుకుంటే బెటర్ అని మంత్రి ఎద్దేవా చేశారు. నిజానికి ఈ పీపీపీ విధానం అన్నది కేంద్ర ప్రభుత్వం విధానపరంగా తీసుకున్న నిర్ణయం అని మంత్రి అంటున్నారు. ఎన్డీయే ప్రభుత్వం నీతి అయోగ్ ప్రతిపాదనతో తీసుకున్న డెసిషన్ అన్నారు. అలాగే న్యాయ స్థానాలు, పార్లమెంటరీ స్థాయీ సంఘం దీనిని సమర్ధించాయని చెప్పారు. కేవలం ఏపీ మాత్రమే కాదు దేశంలో 29 రాష్ట్రాలలో ఈ పీపీపీ మోడల్ అమలు అవుతోందని మంత్రి చెప్పారు. అందువల్ల జగన్ కి కనుక ధైర్యం ఉంటే తనను జైలుకు పంపించాలని ఆలాగే తన మీద సీబీఐ విచారణ కోరాలని ఆయన సవాల్ చేశారు.

**మధ్యలో బీజేపీ :**
నిజానికి బీజేపీ ఈ విధంగా అనూహ్యంగా మధ్యలోకి వస్తుందని వైసీపీ ఊహించి ఉండదని అంటున్నారు. ఇది కేవలం టీడీపీ వర్సెస్ వైసీపీగా మారిస్తే రాజకీయంగా తమకు లాభంగా ఉంటుందని వైసీపీ వ్యూహంగా ఉంది. కానీ ఏకంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వం నీతి అయోగ్ ఇలా అన్నీ ముందుకు వస్తే కనుక వైసీపీ ఏమి చేస్తుందన్నదే అతి పెద్ద చర్చగా ఉంది. జగన్ కూడా ఈ తీరున బీజేపీ మంత్రి నుంచి ఘాటు రియాక్షన్ ఊహించి ఉండరని అంటున్నారు. ఇప్పటిదాకా వైసీపీ బీజేపీని విమర్శించినది లేదు, ఏ విషయం అయినా కూడా టీడీపీనే టార్గెట్ చేస్తూ వస్తోంది. మరి బీజేపీ ఇంత క్లారిటీగా చెప్పిన తరువాత ఏకంగా మంత్రి సవాల్ చేసిన తరువాత వైసీపీ మౌనంగా ఉంటే ఏ మాత్రం కుదరదు, అలాగని కమలంతో కయ్యానికి సిద్ధంగా ఉంటుందా అన్నదే ఇపుడు ఆసక్తిని కలిగించే విషయంగా ఉంది. చూడాలి మరి. ఈ బిగ్ ట్విస్ట్ లో వైసీపీ ఎలా రియాక్ట్ అవుతుందో.

# గ్రీన్ కార్డ్ లాటరీని నిలిపివేసిన ట్రంప్.. కాల్పుల ఘటనతో సంచలన నిర్ణయం

- మొదటి పేజీ తరువాయి
తేలడంతో, గ్రీన్ కార్డ్ లాటరీ కార్యక్రమాన్ని తక్షణమే నిలిపివేస్తున్నట్లు ప్రకటించారు. ట్రంప్ ఆదేశాల మేరకు యునైటెడ్ స్టేట్స్ సిటిజన్‌షిప్ అండ్ ఇమ్మిగ్రేషన్ సర్వీసెస్ ఈ కార్యక్రమాన్ని నిలిపివేయాలని ఆదేశించినట్లు హోంల్యాండ్ సెక్యూరిటీ సెక్రటరీ క్రిస్టీ నోమ్ సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్ 'ఎక్స్'లో తెలిపారు. "ఇంతటి ఘోరానికి పాల్పడిన వ్యక్తిని మన దేశంలోకి అసలు అనుమతించాల్సింది కాదు" అని ఆమె పేర్కొన్నారు.
పోర్చుగల్ జాతీయుడైన క్లాడియో నెవెస్ వాలెంటె (48), బ్రౌన్ యూనివర్సిటీలో కాల్పులు జరిపి ఇద్దరు విద్యార్థులను చంపి, మరో తొమ్మిది మందిని గాయపరిచాడు. అలాగే ఎంఐటీలో ఒక ప్రొఫెసర్‌ను కూడా హత్య చేశాడు. ఆ తర్వాత గురువారం సాయంత్రం తుపాకీతో కాల్చుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు. నిందితుడు 2017లో డైవర్సిటీ వీసా లాటరీ ద్వారానే చట్టబద్ధమైన శాశ్వత నివాస హోదా పొందాడని యూఎస్ అటార్నీ లియా ఫోలీ తెలిపారు.అమెరికాలో తక్కువ ప్రాతినిధ్యం ఉన్న దేశాల వారికి ప్రతి ఏటా లాటరీ పద్ధతిలో 50,000 గ్రీన్ కార్డులు జారీ చేసేందుకు కాంగ్రెస్ ఈ డైవర్సిటీ వీసా ప్రోగ్రామ్‌ను రూపొందించింది. ట్రంప్ చాలాకాలంగా ఈ లాటరీ విధానాన్ని వ్యతిరేకిస్తున్నారు. తాజా ఘటనను కారణంగా చూపి తన వలస విధాన లక్ష్యాలను ముందుకు తీసుకెళుతున్నారని విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ నిర్ణయంపై న్యాయపరమైన సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది.

# బంగ్లాదేశ్‌లో దారుణం..హిందూ యువకుడిని కొట్టి చంపి, దహనం చేసిన అల్లరిమూక

- మొదటి పేజీ తరువాయి
వందలాది మందితో కూడిన మూక అతడిని చుట్టుముట్టి కర్రలతో దాడి చేసి హతమార్చింది. ఆ తర్వాత మృతదేహానికి నిప్పు పెట్టినట్లు సమాచారం. మృతుడిని దీపు చంద్ర దాస్‌గా భలుకా పోలీసులు ధృవీకరించారు.ఈ ఘటనపై బీజేపీ పశ్చిమ బెంగాల్ శాఖ తీవ్రంగా స్పందించింది. దీపు చంద్ర దాస్‌ను కొట్టి, ఉరితీసి, సజీవదహనం చేశారని పేర్కొంది. ఈ ఏడాది ఏప్రిల్‌లో పశ్చిమ బెంగాల్‌లోని ముర్షిదాబాద్‌లో జరిగిన హింసతో ఈ ఘటనను పోల్చింది.బీజేపీ ఐటీ సెల్ చీఫ్ అమిత్ మాలవీయ ఎక్స్ వేదికగా స్పందిస్తూ, "బంగ్లాదేశ్‌లో ఇస్లామిక్ తీవ్రవాదులు దీపు చంద్ర దాస్‌ను కిరాతకంగా చంపేశారు. ఇస్లామిక్ తీవ్రవాదాన్ని అదుపు చేయనప్పుడు, మైనారిటీలకు రక్షణ కరవైనప్పుడు ఎలాంటి దారుణాలు జరుగుతాయో ఈ ఘటనే నిదర్శనం" అని విమర్శించారు. పశ్చిమ బెంగాల్‌లో కూడా మమతా బెనర్జీ తన రాజకీయ ప్రయోజనాల కోసం హిందువులను రెండో శ్రేణి పౌరులుగా మార్చేస్తున్నారని ఆయన ఆరోపించారు.ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో దేశవ్యాప్తంగా అశాంతి నెలకొంది. విద్యార్థి నాయకుడు షరీఫ్ ఉస్మాన్ హాదీ మృతి తర్వాత పలు ప్రాంతాల్లో నిరసనలు హింసాత్మకంగా మారాయి. ఈ క్రమంలోనే మైనారిటీల భద్రతపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. చిట్టగాంగ్‌లోని భారత డిప్యూటీ హైకమిషన్ కార్యాలయం వద్ద కూడా నిరసనకారులు భారత్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# అద్భుతమైన వార్తను పంచుకున్నారు... ఆనంద్ మహీంద్రాకు థ్యాంక్స్ చెప్పిన సీఎం చంద్రబాబు

ఆంధ్రప్రదేశ్‌లోని అరకు కాఫీ ప్రపంచవ్యాప్తంగా అద్భుతమైన ఆదరణ పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు హర్షం వ్యక్తం చేశారు. అరకు కాఫీకి చెందిన 'నానోలాట్ సిరీస్' విడుదలైన కొద్ది గంటల్లోనే అమ్ముడుపోవడంపై ఆయన స్పందించారు. ఈ శుభవార్తను పంచుకున్నందుకు పారిశ్రామికవేత్త ఆనంద్ మహీంద్రాకు ధన్యవాదాలు తెలిపారు. అరకు రైతులకు ఆనంద్ మహీంద్రా అందిస్తున్న నిరంతర మద్దతును చంద్రబాబు ప్రశంసించారు. ఒక సిరీస్ విడుదలైన ఒక్క రోజులో, మరొకటి కేవలం కొన్ని గంటల్లో అమ్ముడుపోవడం అరకు కాఫీ ప్రత్యేకతకు లభిస్తున్న ప్రపంచ స్థాయి గుర్తింపునకు నిదర్శనమని అన్నారు. అరకు కాఫీని ప్రపంచ ప్రఖ్యాత బ్రాండ్‌గా తీర్చిదిద్దిన నాంది ఫౌండేషన్‌కు ఆయన ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

అంతకుముందు, అరకు కాఫీ తాజా ఘనత గురించి ఆనంద్ మహీంద్రా ట్వీట్ చేశారు. "ఆంధ్రప్రదేశ్‌లోని అరకు లోయ ఖ్యాతి మరోసారి అంతర్జాతీయ స్థాయికి చేరింది. ఇక్కడి కాఫీ బ్రాండ్ 'అరకు కాఫీ' సరికొత్త రికార్డు సృష్టించింది. తాజాగా విడుదల చేసిన 'నానోలాట్ సిరీస్' కాఫీ కిలో ఏకంగా రూ. 10,000 ధర పలికింది. ఇంతటి ఖరీదైనప్పటికీ, ఆన్‌లైన్‌లో అమ్మకానికి పెట్టిన రెండో విడత కాఫీ కేవలం రెండు గంటల్లోనే పూర్తిగా అమ్ముడుపోవడం విశేషం. తొలి విడత కాఫీ 24 గంటల్లోనే అమ్ముడైంది.అత్యంత అరుదైన, స్వచ్ఛమైన కాఫీగా ఈ నానోలాట్ సిరీస్‌ను పరిచయం చేశారు. ఒక్కో రైతు తమకు కేటాయించిన చిన్న చిన్న క్షేత్రాల్లో, చాలా తక్కువ పరిమాణంలో ఈ కాఫీని పండిస్తారు. ఆ గింజలను మైక్రో-బ్యాచ్‌లలో వేయించి, వాటి సహజమైన రుచి, సువాసనలు కోల్పోకుండా ప్యాక్ చేస్తారు. అందుకే దీనికి అంతర్జాతీయ మార్కెట్‌లో ఇంతటి డిమాండ్ ఏర్పడింది. భారతీయ అరేబికా కాఫీకి ఇప్పటివరకు లభించిన అత్యధిక ధరలలో ఇది ఒకటిగా నిలిచింది.ఈ అద్భుత విజయం వెనుక నాంది ఫౌండేషన్ 25 ఏళ్ల అవిశ్రాంత కృషి ఉంది. అరకు లోయలోని గిరిజన రైతుల జీవితాలను మార్చేందుకు ఈ సంస్థ విశేషంగా పనిచేస్తోంది. సాధారణంగా ద్రాక్ష సాగులో వాడే 'టెర్రాయిర్' (%వతీతీశీఱతీ%) అనే ప్రత్యేక పద్ధతిని కాఫీ సాగులో ప్రవేశపెట్టింది. స్థానిక నేల, సూక్ష్మ వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా సాగు పద్ధతులను మార్చడం ద్వారా అరకు కాఫీకి ప్రపంచస్థాయి గుర్తింపును తీసుకొచ్చింది. ఈ ఘనత సాధించిన నాంది ఫౌండేషన్ అధిపతి మనోజ్ కుమార్ బృందానికి ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి" అని ఆనంద్ మహీంద్రా వివరించారు.

# ఈ విధంగా మాట్లాడడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం

వైసీపీ అధినేత జగన్ పై టీడీపీ ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్రం విధ్వంసం నుంచి వికాసం వైపు అడుగులేస్తుంటే, ప్రగతిని అడ్డుకునేలా మాట్లాడటం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనమని ఆయన మండిపడ్డారు. ముఖ్యమంత్రి హోదాలో పనిచేసిన వ్యక్తి, కాంట్రాక్టర్లను జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం తగదని హితవు పలికారు. ముఖ్యమంత్రి చంద్రబాబు వంటి సీనియర్ నేతను ఏకవచనంతో సంబోధించడం ఆయన స్థాయిని మరింత దిగజార్చుతోందని విమర్శించారు. ఈ మేరకు ట్వీట్ చేశారు.
"అధికారంలోకి వస్తే.. మెడికల్ కాలేజీలను దక్కించుకున్న కాంట్రాక్టర్లను, నిర్వాహకులను రెండు నెలల్లో జైలుకు పంపుతానంటూ బెదిరింపులకు దిగడం ముఖ్యమంత్రి హోదాలో పని చేసిన వ్యక్తికి ఏమాత్రం తగదు. దేశ రాజకీయాల్లో ఎంతో సీనియరైన, గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు గారిని ఏకవచనంతో సంబోధించడం, చంద్రబాబు గారి మాటలు విన్న కలెక్టర్లు తలలు బండకేసి బాదుకోవాలి అంటూ అభ్యంతర వ్యాఖ్యానాలు చేయడం తీవ్ర ఆక్షేపణీయం. రుషికొండ ప్యాలెస్ కోసం రూ.453 కోట్లు ఖర్చు చేసిన జగన్మోహన్ రెడ్డి ఇప్పుడా మొత్తం రూ.240 కోట్లేనని బుకాయించడం ఆయన రెండు నాల్కల ధోరణికి నిదర్శనం. రూ.7 కోట్ల ఆదాయం వచ్చే టూరిజం భవనాలను
వైసీపీ హయాంలో కూలగొట్టారు. ప్రత్యేకంగా తన కుటుంబం కోసం ప్యాలెస్ కట్టుకోవడానికి వందల కోట్ల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసినందుకు ప్రశ్చాతాపం చెందకుండా "రుషికొండ ప్యాలెస్ బ్రహ్మాండమైన భవనం, విశాఖకు తలమానికం.. ప్రత్యేక ఆకర్షణ.." అంటూ గొప్పలు చెప్పడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే" అని గంటా శ్రీనివాసరావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

# ఉద్యోగ అభ్యర్థుల నిజాయతీకి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలి

ప్రభుత్వ ఉద్యోగాల కోసం అభ్యర్థులను ఎంపిక చేసేటప్పుడు వారి నిజాయతీ, సమగ్రతకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఉద్బోధించారు. ఈ రెండు లక్షణాలు అత్యంత కీలకమని, వీటి విషయంలో ఎలాంటి రాజీకి తావులేదని ఆమె స్పష్టం చేశారు. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో ప్రారంభమైన రాష్ట్రాల పబ్లిక్ సర్వీస్ కమిషన్ల (పీఎస్సీ) చైర్‌పర్సన్‌ల జాతీయ సదస్సును ఆమె ప్రారంభించి కీలక ప్రసంగం చేశారు.ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ, "అభ్యర్థులలో నైపుణ్యాలు లేదా సామర్థ్యాలు తక్కువగా ఉంటే, వాటిని శిక్షణ కార్యక్రమాలు, ఇతర వ్యూహాల ద్వారా మెరుగుపరచవచ్చు. కానీ, సమగ్రత, నిజాయతీ లోపిస్తే మాత్రం పరిపాలనలో అధిగమించలేని పెను సవాళ్లు ఎదురవుతాయి. అందుకే నియామక ప్రక్రియలో చిత్తశుద్ధికి కమిషన్లు పెద్దపీట వేయాలి" అని అన్నారు. ప్రభుత్వ సేవకులుగా బాధ్యతలు చేపట్టాలనుకునే యువతకు సమాజంలోని అట్టడుగు వర్గాలు, బలహీన వర్గాల కోసం పనిచేయాలనే తపన ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

**మహిళల పట్ల సున్నితత్వం అవసరం**
ప్రభుత్వ పాలనలో మహిళల అవసరాలు, ఆకాంక్షల పట్ల సివిల్ సర్వెంట్లు మరింత సున్నితంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. "పబ్లిక్ సర్వీస్ కమిషన్లు అభ్యర్థులలో జెండర్ సెన్సిటైజేషన్‌కు అధిక ప్రాధాన్యత ఇవ్వాలి. అప్పుడే ప్రభుత్వ పథకాలు, సేవలు మహిళలకు మరింత సమర్థవంతంగా చేరతాయి" అని ఆమె వివరించారు. నిష్పాక్షికత, కొనసాగింపు, స్థిరత్వం వంటి కీలక లక్షణాలను ప్రభుత్వ పాలనకు అందించేది 'శాశ్వత కార్యనిర్వాహక వర్గం' అని, ఈ వర్గాన్ని ఎంపిక చేసే బాధ్యత పీఎస్సీలదేనని ఆమె గుర్తుచేశారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలలో ప్రజోపయోగ విధానాలు సక్రమంగా అమలు కావాలంటే ఈ అధికారుల సమగ్రత, సున్నితత్వం, సామర్థ్యం చాలా ముఖ్యమని తెలిపారు.

**'వికసిత భారత్' లక్ష్య సాధనలో కీలక పాత్ర**
మారుతున్న సాంకేతిక సవాళ్లను ముందుగానే ఊహించి, నియామక ప్రక్రియలో పారదర్శకత, విశ్వసనీయతను బలోపేతం చేయడంపై కమిషన్లు దృష్టి సారించాలని రాష్ట్రపతి సూచించారు. ప్రపంచంలోనే
అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా, విభిన్న సంస్కృతులకు నిలయంగా ఉన్న భారతదేశానికి అన్ని స్థాయిలలో సమర్థవంతమైన పరిపాలన వ్యవస్థలు అవసరమని ఆమె పేర్కొన్నారు.
"త్వరలోనే ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలని దేశం లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే, 2047 నాటికి 'వికసిత భారత్' లక్ష్యాన్ని సాధించే దిశగా మనం పయనిస్తున్నాం. ఈ లక్ష్యాల సాధనలో పీఎస్సీలు ఎంపిక చేసే అధికారుల పాత్ర అత్యంత కీలకం" అని అన్నారు.
ఈ సదస్సులో తెలంగాణ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, యూజీసీ చైర్మన్ వినీర్ జోషి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది నిమిత్తం హైదరాబాద్ లో ఉండడం తెలిసిందే.

## కొడాలి నానికి షాక్.. క్రికెట్ బెట్టింగ్‌లో పట్టుబడ్డ ప్రధాన అనుచరుడు

మాజీ మంత్రి, గుడివాడ వైసీపీ నేత కొడాలి నానికి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఆయన ప్రధాన అనుచరుడు, రాజకీయ సలహాదారు అయిన కూనసాని వినోద్‌ను గుడివాడ వన్ టౌన్ పోలీసులు ఈరోజు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ క్రికెట్ బెట్టింగ్‌కు పాల్పడుతుండగా వినోద్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఆయన వద్ద నుంచి రూ.50 వేల నగదు, ఒక సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు.గత వైసీపీ ప్రభుత్వ హయాంలో వినోద్ ఎలాంటి అడ్డూ అదుపూ లేకుండా పేకాట శిబిరాలు నిర్వహించినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఏర్పాటయ్యాక కూడా ఆయన అక్రమ కార్యకలాపాలు కొనసాగిస్తున్నారనే పక్కా సమాచారంతో పోలీసులు
రంగంలోకి దిగారు. ఈ క్రమంలోనే ఆన్‌లైన్ బెట్టింగ్‌లో నిమగ్నమై ఉండగా వినోద్‌ను రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు.ఈ ఘటనపై కేసు నమోదు చేసిన పోలీసులు, వినోద్‌ను విచారిస్తున్నారు. పోలీసుల దర్యాప్తులో మరిన్ని కీలక విషయాలు వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. కొడాలి నానికి అత్యంత సన్నిహితుడిగా పేరున్న వినోద్ అరెస్ట్ కావడం స్థానికంగా, రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

# 9 మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ వన్ టు వన్ సమావేశాలు

డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ తమ పార్టీ ఎమ్మెల్యేలతో సమావేశమవుతున్నారు. శుక్రవారం నుంచి ఆయన పార్టీ శాసనసభ్యులతో వన్ టూ వన్ (ముఖాముఖి) భేటీలు నిర్వహిస్తున్నారు. నియోజకవర్గాల్లో క్షేత్రస్థాయి పరిస్థితులు, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఆయన ప్రధానంగా దృష్టి సారించారు. ఈ సమావేశాల పరంపర మండలి బుద్ధప్రసాద్‌తో మొదలైంది.ఈ సమీక్షల్లో భాగంగా, ప్రతి నియోజకవర్గంలో ఇప్పటివరకు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల అమలు తీరు, కొనసాగుతున్న ప్రాజెక్టుల వివరాలను పవన్ కల్యాణ్ అడిగి తెలుసుకోనున్నారు. అదేవిధంగా, నియోజకవర్గాల్లో ఇంకా పరిష్కారం కాని సమస్యలు, పార్టీ కార్యక్రమాల నిర్వహణ వంటి
అంశాలపై ఎమ్మెల్యేలతో చర్చిస్తారు.ఈ రోజు మొత్తం తొమ్మిది మంది ఎమ్మెల్యేలతో పవన్ కల్యాణ్ సమావేశం కానున్నారు. మండలి బుద్ధ ప్రసాద్ అనంతరం దేవ వరప్రసాద్, లోకం నాగ మాధవి, గిడ్డి సత్యనారాయణ, పంతం నానాజీ, సీహెచ్ వంశీకృష్ణ, నిమ్మక జయకృష్ణ, పంచకర్ల రమేశ్ బాబు, సుందరపు విజయ్ కుమార్ లతో ఆయన ముఖాముఖి భేటీ అవుతారు.

### హర్దీప్ పూరీతో సీఎం చంద్రబాబు భేటీ... నెల్లూరు బీపీసీఎల్ ప్రాజెక్టు శంకుస్థాపనకు ఆహ్వానం

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఢిల్లీలో కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీతో ఈ సాయంత్రం భేటీ అయ్యారు. నెల్లూరు జిల్లాలో ఏర్పాటు చేయనున్న బీపీసీఎల్ గ్రీన్‌ఫీల్డ్ రిఫైనరీ ప్రాజెక్ట్ శంకుస్థాపన కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కేంద్ర మంత్రిని ఆయన సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ప్రాజెక్ట్ పురోగతిని, దాని ప్రాధాన్యతను ముఖ్యమంత్రి వివరించారు. సుమారు రూ. 96,862 కోట్ల భారీ పెట్టుబడితో రానున్న ఈ ప్రాజెక్ట్, దేశంలోనే అతిపెద్ద సమీకృత ఇంధన ప్రాజెక్టులలో ఒకటిగా నిలవనుందని తెలిపారు. ఈ ప్రాజెక్టు కోసం రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే 6,000 ఎకరాల భూమిని కేటాయించడంతో పాటు, పరిశ్రమకు ఆకర్షణీయమైన ప్రోత్సాహకాలను కూడా అందించిందని చంద్రబాబు పేర్కొన్నారు.ప్రాజెక్టుకు సంబంధించిన పబ్లిక్ హియరింగ్ విజయవంతంగా పూర్తయిందని, పర్యావరణ అనుమతులు కూడా త్వరలోనే రానున్నాయని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ప్రాజెక్ట్ పనులు అన్ని దశల్లో వేగంగా ముందుకు సాగుతున్నాయని వివరించారు. ఈ రిఫైనరీ ఏర్పాటుతో రాష్ట్రంలో పెద్ద ఎత్తున ఉద్యోగావకాశాలు లభించడంతో పాటు, పారిశ్రామికాభివృద్ధికి, ఆర్థిక వృద్ధికి గణనీయమైన ఊతం లభిస్తుందని సీఎం చంద్రబాబు ఆశాభావం వ్యక్తం చేశారు.

# ఎవరికి ఎప్పుడు ముహూర్తం పెట్టాలో నాకు తెలుసు

- మొదటి పేజీ తరువాయి
'అలక' అనే ఒక జబ్బు ఉందని, దానిని వీడాలని కార్యకర్తలకు సూచించారు. "ఎమ్మెల్యేపై అలగడం కంటే, ఆయనతో పోరాడాలి. నాలుగు గోడల మధ్య తప్పులను సరిదిద్దాలి" అని హితవు పలికారు. మంగళగిరి, రాజమండ్రి నియోజకవర్గాలు టీడీపీకి కంచుకోటలని, ఇక్కడ పార్టీని ఓడించడం ఎవరి తరమూ కాదని ఆయన స్పష్టం చేశారు.గత వైసీపీ ప్రభుత్వంలో ఆదిరెడ్డి వాసు, ఆయన తండ్రి ఆదిరెడ్డి అప్పారావును అన్యాయంగా జైల్లో పెట్టి వేధించారని లోకేశ్ ఆరోపించారు. అసెంబ్లీ సాక్షిగా అప్పటి ఎమ్మెల్యే ఆదిరెడ్డి భవానీని, నా తల్లిని కూడా అవమానించారు, ఆ విషయాలన్నీ నేను గుర్తుంచుకున్నాను అని తెలిపారు. టీడీపీ అధినేత చంద్రబాబును 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించినప్పుడు రాజమండ్రి కార్యకర్తలు తమ కుటుంబానికి అండగా నిలిచారని కృతజ్ఞతలు తెలిపారు. కార్యకర్తల త్యాగాల వల్లే కూటమి 164 స్థానాల్లో చారిత్రక విజయం సాధించిందని కొనియాడారు. ఈ కార్యక్రమం అనంతరం పార్టీ కోసం కష్టపడిన కీలక కార్యకర్తలను లోకేశ్ సత్కరించి, వారి నుంచి వినతిపత్రాలు స్వీకరించారు.

# వయనాడ్ అడవుల్లో దొరికే మూలికను వాడుతున్నాను

వయనాడ్ అడవులలో లభించే ఒక మూలికను తాను వాడుతున్నానని, దానివల్ల తన అలర్జీ సమస్యలు పూర్తిగా తగ్గిపోయాయని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, స్పీకర్ ఓం బిర్లా, పలువురు కేంద్ర మంత్రులతో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ అన్నారు. డిసెంబర్ 1న ప్రారంభమై 19 రోజుల పాటు సాగిన పార్లమెంట్ శీతాకాల సమావేశాలు వాడీవేడి చర్చలు, విపక్షాల ఆందోళనలతో హోరెత్తాయి. ఈ సమావేశాలు ముగిసిన అనంతరం లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా ఎంపీలకు తేనీటి విందు ఇచ్చారు. ఇందులో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, రామ్మోహన్ నాయుడు, పలువురు అఖిలపక్ష ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రియాంక వయనాడ్ మూలికల గురించి మాట్లాడారు.ఆమె ఇంకా మాట్లాడుతూ, ఏడాదిలో 125 రోజుల పాటు పని కల్పించే వికసిత్ భారత్ గ్యారెంటీ పర్ రోజ్‌గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) (వీబీ-జీ రామ్ జీ) బిల్లును గురువారం అర్ధరాత్రి ఆమోదించిన విషయంపై అఖిలపక్ష ఎంపీలు ప్రధానితో చర్చించారు.అర్ధరాత్రి చట్టాన్ని ఆమోదించడం ఆదర్శవంతంగా ఉండదని, కాబట్టి శీతాకాల సమావేశాలను పొడిగించి ఉండాల్సిందని ప్రధానమంత్రితో అన్నారు. అయితే ఈ బిల్లుపై ప్రతిపక్షాలు తరుచూ నిరసనలు చేపట్టడం వల్ల పార్లమెంట్ సమావేశాల్లో అంతరాయాలు ఏర్పడ్డాయని, అరిచి అరిచి వారి గొంతులు అలసిపోవద్దని తాను కోరుకుంటున్నానని మోదీ సరదాగా వ్యాఖ్యానించారు. దీంతో అక్కడున్న వారంతా చిరునవ్వులు చిందించారు.

## క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్ప ఆస్తులు అటాచ్ చేసిన ఈడీ

అక్రమ బెట్టింగ్ యాప్‌కు సంబంధించిన మనీలాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా భారత మాజీ క్రికెటర్లు యువరాజ్ సింగ్, రాబిన్ ఊతప్పతో పాటు ప్రముఖ నటుడు సోనూ సూద్, తృణమూల్ కాంగ్రెస్ మాజీ ఎంపీ మిమీ చక్రవర్తి ఆస్తులను అటాచ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం అధికారిక వర్గాలు వెల్లడించాయి.ఈ జాబితాలో నటి నేహా శర్మ, మోడల్ ఊర్వశీ రౌతేలా తల్లి, బెంగాలీ నటుడు అంకుశ్ హజ్రాల ఆస్తులు కూడా ఉన్నాయి. మనీలాండరింగ్ నిరోధక చట్టం ) కింద ఈడీ తాత్కాలిక ఉత్తర్వులు జారీ చేసింది. జప్తు చేసిన ఆస్తుల్లో యువరాజ్ సింగ్‌కు చెందిన రూ.2.5 కోట్లు, సోనూ సూద్‌కు చెందిన రూ.1 కోటి, మిమీ చక్రవర్తికి చెందిన రూ.59 లక్షలు, నేహా శర్మకు చెందిన రూ.1.26 కోట్లు, రాబిన్ ఊతప్పకు చెందిన రూ.8.26 లక్షలు, ఊర్వశీ రౌతేలా తల్లికి చెందిన రూ.2.02 కోట్ల ఆస్తులు ఉన్నాయి.విదేశాల్లో రిజిస్టర్ అయిన '1xbet' అనే అక్రమ బెట్టింగ్ యాప్ ద్వారా రూ.1000 కోట్లకు పైగా మనీలాండరింగ్ జరిగినట్లు ఈడీ గుర్తించింది. ఈ కేసులో గతంలోనే ఈ సెలబ్రిటీలందరినీ ఈడీ విచారించింది. వారి ఆస్తులను 'అక్రమ సంపాదన'గా (ప్రొసీడ్స్ ఆఫ్ క్రైమ్) పరిగణించి తాజా చర్యలు తీసుకుంది. ఇదే కేసులో గతంలో మాజీ క్రికెటర్లు శిఖర్ ధావన్, సురేశ్ రైనాలకు చెందిన రూ.11.14 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ అటాచ్ చేసిన విషయం తెలిసిందే.

పెన్ పవర్
ఉభయ గోదావరి
కాకినాడ । డా॥ బి.ఆర్. అంబేడ్కర్ కోనసీమ । తూర్పు గోదావరి । పశ్చిమ గోదావరి । ఏలూరు

# రూ.కోటి వ్యయంతో మట్లపాలెంలో ఫిష్ ల్యాండింగ్ సెంటర్ ప్రారంభం

**14 గ్రామాలకు మేలు - 10 నుంచి 15 టన్నుల వరకూ రోజువారీ వ్యాపారం : జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ/తాళ్లరేవు, పెన్ పవర్, డిసెంబర్ 19:** జిల్లా మత్స్యశాఖ ఆధ్వర్యంలో తాళ్లరేవు మండలం జి.వేమవరం గ్రామపంచాయతీ పరిధిలోని మట్లపాలెం వద్ద రూ.కోటి వ్యయంతో నిర్మించిన చేపల మార్కెట్ షెడ్డు (ఫిష్ ల్యాండింగ్ సెంటర్)ను శుక్రవారం జిల్లా కలెక్టర్ షణ్మోహన్ ప్రభుత్వ విప్, ముమ్మిడివరం ఎమ్మెల్యే దాట్ల సుబ్బారాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావులతో కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందరరేగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ మాట్లాడుతూ, క్రిస్మస్, న్యూ ఇయర్, సంక్రాంతి పండుగల శుభ తరుణంలో 14 గ్రామాల ప్రజలకు ఉపయోగపడే అభివ ృద్ధి పనిని ప్రారంభించడం ఆనందంగా ఉందన్నారు. 2018లో రాష్ట్రీయ క ృషి వికాస్ యోజన కింద మంజూరైన నిధులతో నిర్మాణం చేపట్టిన ఈ ఫిష్ ల్యాండింగ్ సెంటర్ వివిధ కారణాలతో ఆలస్యమైందని, స్థానిక ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో పనులు పూర్తిచేసి మత్స్యకారుల వినియోగంలోకి తీసుకురావడం శుభ పరిణామమన్నారు. రెండు విశాలమైన ఆక్షన్ హాళ్లు, అమ్మకపు హాళ్ల ద్వారా పరిశుభ్రమైన వాతావరణంలో మత్స్య ఉత్పత్తులకు గిట్టుబాటు ధర లభిస్తుందన్నారు. రోజుకు 10 నుంచి 15 టన్నుల వరకూ వ్యాపారం జరిగే అవకాశముందని తెలిపారు. కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలను పీఎంఎంఎస్వై పథకం కింద ఏర్పాటు చేసే విషయమై పరిశీలన జరుగుతుందన్నారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బారాజు మాట్లాడుతూ, గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో నిలిచిపోయిన పనులను ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తక్కువ కాలంలోనే పూర్తి చేసి మత్స్యకారులకు అంకితం చేసిందన్నారు. మట్లపాలెం చాపల మార్కెట్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ప్రసిద్ధమైందని, 14 గ్రామాలకు చెందిన 250 బోట్లు, 1500 మంది వ్యాపారస్తులు ఇక్కడ వ్యాపారంలో పాల్గొంటారని తెలిపారు. రోజుకు రూ.35 నుంచి 50 లక్షల వరకు వ్యాపారం జరుగుతుందని పేర్కొన్నారు. ల్యాండ్ ఫిల్లింగ్, అప్రోచ్ రోడ్డు, జెట్టీల నిర్మాణంతో పాటు కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలు కల్పించి మార్కెట్‌ను మరింత అభివ ృద్ధి చేస్తామన్నారు. మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు మాట్లాడుతూ, ఇంతకుముందు రోడ్లపైనే చేపలు అమ్ముకున్న మత్స్యకారులకు శాశ్వత మార్కెట్ లభించడం సంతోషకరమన్నారు. అప్రోచ్ రోడ్డు, కోల్డ్ స్టోరేజ్ ఏర్పాట్లపై అధికారులు ద ృష్టి పెట్టాలని సూచించారు. రానున్న గోదావరి పుష్కరాల నేపథ్యంలో ఈ సెంటర్‌ను ఆధునీకరిస్తే పర్యాటకంగానూ అభివ ృద్ధి చెందుతుందన్నారు. జిల్లా మత్స్యశాఖ డీడీ క ృషా?రావు మాట్లాడుతూ, ఈ కేంద్రం ద్వారా మత్స్యకార మహిళలు, వ్యాపారస్తులు పెద్ద మొత్తాల్లో చేపలు, రొయ్యలు కొనుగోలు చేస్తారని తెలిపారు. 20 శాతం సముద్ర ఉత్పత్తులు, 80 శాతం చెరువు చేపలు, రొయ్యలు ఇక్కడ లభ్యమవుతాయని చెప్పారు. అనంతరం పటవల గ్రామం నుంచి శాంతమూల గ్రామానికి పంచాయతీరాజ్ శాఖ ద్వారా రూ.1.73 కోట్లతో నిర్మించిన నూతన సీసీ రోడ్డును కలెక్టర్ షణ్మోహన్, ఎమ్మెల్యే దాట్ల సుబ్బారాజు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తాళ్లరేవు ఎంపీపీ రాయుడు సునీత, జి.వేమవరం సర్పంచ్ పి. సూరిబాబు, పంచాయతీరాజ్ ఎస్ఈ ఏవీఎస్ శ్రీనివాసు, ఇరిగేషన్ ఈఈ ఎంవీవీ కిషోర్, తహసీల్దార్ పి.త్రినాధరావు, మత్స్యశాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో నూతన భవనాలను ప్రారంభించిన మంత్రి లోకేష్

# ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:** రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ రాజమహేంద్రవరంలో పలు అభివ ృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీలో వివిధ విభాగాలకు సంబంధించి నూతనంగా నిర్మించిన పలు భవనాలను లాంఛనంగా ప్రారంభించారు. తొలుత కళాశాల ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు నిర్వాహకులు ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆర్ట్స్ కాలేజ్ మెయిన్ గేట్ వద్ద కాలేజీ లోగోను ఆవిష్కరించారు. అనంతరం నూతనంగా నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ బ్లాక్ ను ప్రారంభించారు. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. హై-గ్లో ల్యాబ్ ఆన్ వీల్స్ సైన్స్ ప్రాజెక్ట్ ను పరిశీలించారు. విద్యార్థులతో సంభాషించారు. ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను ప్రారంభించారు. విద్యార్థులు రూపొందించిన పలు ఆవిష్కరణలను పరిశీలించారు. ఈ సందరరేగా వాల్ ఆఫ్ ఫేమ్ లో సంతకం చేశారు. కాలేజీలో వందేమాతరం మూవ్ వెంట్ మెమోరియల్ ను మంత్రి ఆవిష్కరించారు. వందేమాతరం ఉద్యమానికి ప్రతీకగా సైన్స్ బ్లాక్ వద్ద వందేమాతరం పార్క్ ను ప్రారంభించారు. ఈ సందరరేగా వందేమాతరం ఉద్యమంలో గవర్నమెంట్ కాలేజీ పాత్రను విద్యార్థులు వివరించారు. విదేశీ విద్యార్థుల పరిశోధనల కోసం నూతనంగా నిర్మించిన సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ బిల్డింగ్ ను ప్రారంభించారు. సీవీ రామన్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్ సెంటర్ లో ఇంటర్నేషనల్ స్టూడెంట్స్ తో ఇంటరాక్ట్ అయ్యారు. అరకు కాఫీ కేఫ్ ను సందర్శించారు. . జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ క్రీడల్లో రాణించిన కళాశాల విద్యార్థులను అభినందించారు. కాలేజీ లైబ్రరీని సందర్శించారు. రేర్ బుక్స్ ను మంత్రి పరిశీలించారు. ఈ సందరరేగా ఒక పుస్తకాన్ని మంత్రి లోకేష్ కు బహూకరించారు.

**ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం క ృషి**

ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజీ అభివ ృద్ధికి కూటమి ప్రభుత్వం క ృషిచేస్తోందన్నారు . విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ నేత ృత్వంలో కాలేజీలో ఆధునిక వసతులను సమకూర్చారు. రాజమండ్రి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ సహకారంతో రూ.32 లక్షల వ్యయంతో కాలేజీ ఆధునిక డిజైన్ తో మెయిన్ అవుట్ గేట్ ఎలివేషన్ ను నిర్మించారు. పూర్వ విద్యార్థి అయిన నున్న తిరుమల రావు (తిరుమల ఎడ్యుకేషన్ ఇన్ స్టిట్యూషన్స్), రూసా( =ఖూూ ) సహకారంతో రూ.70 లక్షల వ్యయంతో ఇండిపెండెంట్ కామర్స్ బ్లాక్ ను నిర్మించారు. అదేవిధంగా పూర్వవిద్యార్థి డాక్టర్ ఏవీఎస్ రాజు(యూఎస్ఏ), సీపీడీసీ సహకారంతో రూ.11 లక్షలు వెచ్చించి సెంటర్ ఫర్ ఇంటర్నేషనల్ స్టడీస్ అండ్ రీసెర్చ్( జ×ూ= ) సెంటర్ ను నెలకొల్పారు. హన్స( ఝఅఖ ) సొల్యూషన్స్ రూ.1.2 కోట్ల సీఎస్ఆర్ నిధులు వెచ్చించి ఇన్నోవేషన్ అండ్ ఇంక్యుబేషన్ హబ్ ను( ××ఎ )ను నిర్మించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రూ.55 లక్షలు వెచ్చించి ఏఐ-డ్రివన్ డిజిటల్ క్లాస్ రూమ్స్, రూ.కోటి వ్యయంతో రీసెర్చ్ అడ్వాన్సెస్ ఇన్ మెటీరియల్స్ సైన్స్ సెంటర్ అప్ గ్రేడ్, కాలేజీ ఇంటర్నల్ ఫండింగ్ కింద రూ.2.2 కోట్ల వ్యయంతో బుద్ధ భవన్ బ్లాక్ విస్తరణ, రూ.1.2 కోట్ల వ్యయంతో టెక్నోస్పియర్ కంప్యూటర్ ల్యాబ్, రూ.27 లక్షలు వెచ్చించి యాంఫీ థియేటర్, రూ.12 లక్షల వ్యయంతో ఇన్నర్ గేట్, సెంట్రల్ ఆర్చ్ ను నిర్మించారు. ఈ కార్యక్రమంలో రాజమండ్రి గవర్నమెంట్ కాలేజీ (అటానమస్) ప్రిన్సిపల్ డాక్టర్ కె.రామచంద్రరావు, ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, రుడా ఛైర్మన్ బొడ్డు వెంకటరమణ చౌదరి, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై.మేఘా స్వరూప్, రాజమండ్రి ఆర్టీఐహెచ్ నోడల్ ఆఫీసర్ సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదికవి నన్నయ్య విశ్వవిద్యాలయంలో నూతన భవనాలను ప్రారంభించిన రాష్ట్ర విద్య మంత్రి లోకేష్

**స్థానిక ఎమ్మెల్యే బత్తుల ఫ్లెక్సీలు లేకపోవడంపై వివాదం**



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్19:** ఆర్ట్స్ కాలేజీలో కార్యక్రమం అనంతరం విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్ ఆదికవి నన్నయ్య యూనివర్సిటీని సందర్శించారు. యూనివర్సిటీలో రూ.34 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన మూడు భవనాలను ప్రారంభించారు. యూనివర్సిటీ ప్రాంగణానికి చేరుకున్న మంత్రి లోకేష్ కు అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు ఘనస్వాగతం పలికారు. విశ్వవిద్యాలయంలో మంజీరా బ్లాక్ పేరుతో నూతనంగా నిర్మించిన ఎగ్జామినేషన్ బిల్డింగ్, గౌతమి బ్లాక్ పేరుతో నిర్మించిన కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్, ఇంద్రావతి బ్లాక్ పేరుతో నిర్మించిన స్కూల్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్ మెంట్ స్టడీస్ భవనాలను ప్రారంభించారు. ఈ సందరరేగా ఏర్పాటుచేసిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, కళాశాల విద్య కమిషనర్ నారాయణ భరత్ గుప్తా, జేసీ వై.మేఘా స్వరూప్, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ వైస్ ఛాన్స్ లర్ ప్రొఫెసర్ ఎస్.ప్రసన్న శ్రీ, యూని వర్సిటీ ఆర్ట్స్ అండ్ కామర్స్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ డి.జ్యోతిర్మయి, ఆదికవి నన్నయ్య యూనివర్సిటీ సైన్స్ అండ్ టెక్నాలజీ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ పి.విజయ నిర్మల, యూనివర్సిటీ ఇంజనీరింగ్ విభాగం ప్రిన్సిపల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, యూనివర్సిటీ ఎడ్యుకేషన్ విభాగం ప్రిన్సిపల్ ప్రొఫెసర్ కె.సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

**ఫ్లెక్సీ వివాదం...**

ఆదికవి నన్నయ్య విద్యాలయంలో ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష? ఫ్లెక్సీ ఏర్పాటు చేయకపోవడంపై జనసేన కార్యకర్తలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదే విషయాన్ని జనసేన పార్టీ నా సేవా నా వంతు నియోజకవర్గం కో-ఆర్డినేటర్, ఎమ్మెల్యే సతీమణి బత్తుల వెంకటలక్ష్మిని ఉపకులపతి ఆచార్య ప్రసన్న శ్రీ వ్యక్తిగత సహాయకుడు ప్రతాప్ రెడ్డి అడగడం జరిగింది. ఆయన ఆమెను చేతులు అడ్డుపెట్టి అడ్డగించడం జరిగింది. జనసేన పార్టీ నాయకులు విశ్వవిద్యాలయం గౌతమి బ్లాక్ ఆవరణలో ఆందోళన చేయడంతో తీవ్ర ఉద్రిక్తత ఏర్పడడంతో ఎమ్మెల్యే జోక్యం చేసుకోవడంతో వివాదం ముగిసింది. విశ్వవిద్యాలయంలో ఇంజనీరింగ్ కాలేజీ గౌతమి బ్లాక్ నూతన భవనాలు ప్రారంభోత్సవాని రాష్ట్ర ఐటి విద్యా శాఖా మంత్రి నారా లోకేష్ శుక్రవారం వచ్చారు. జిల్లా పర్యటనకు వచ్చిన మంత్రి లోకేష్ కు జిల్లాలో ఎమ్మెల్యేలు, ఇన్ చార్జిలు స్వాగత ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. దీనిపై వెంకటలక్ష్మి తో ఉన్న పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేసి ప్రతాప్ రెడ్డిని కొట్టినట్లు తెలిసింది. గౌతమి బ్లాక్ బయట ఉపకులపతికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ నేపథ్యంలో పోలీసులకు, జనసేన నాయకులకు వివాదం ఏర్పడి ఉద్రిక్తతకు దారితీసింది. అయితే ఎమ్మెల్యే బత్తుల బలరామక ృష?, సతీమణి వెంకటలక్ష్మి కార్యకర్తలు, నాయకులను ప్రశాంతంగా ఉండాలని కోరారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అధికారులు చిన్న ,చిన్న తప్పులు చేసిన సర్దుకు పోవాలన్నారు. జిల్లాలో అందరి ఎమ్మెల్యేల ఫ్లెక్సీలు పెట్టి స్థానిక ఎమ్మెల్యే కు పెట్టకపోవడం పై తనకు అభ్యంతరం లేదని ప్రజల గుండెల్లో ఉంటానని చెప్పారు. ఉపకులపతి తీరు వైకాపా నాయకురాలుగా ఉందని అసహనం వ్యక్తం చేశారు. ఇటువంటి చర్యలు మానుకోవాలని హితవు పలికారు. ఈ వివాదంలో కానవరం వ్యవసాయ సొసైటీ అధ్యక్షుడు నాతిపాం దొరబాబు, శ్రీక ృష?పట్నం సర్పంచ్ కిమిడి శ్రీరాం, మండల కో- ఆర్డినేటర్ వేంగిశెట్టి రాజు, అడపా శ్రీనివాస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఈ సంఘటనపై ఉపకులపతి ఆచార్య ప్రసన్న శ్రీ వివరణ కోరగా ఏ వివాదం లేదన్నారు.

# కొండపోడు భూ సమస్యలపై ప్రజా దర్బార్ కు వినతుల వెల్లువ.

**కొండపాడు భూముల్లో రాజకీయం నడుస్తుంది: గిరిజనుల ఆరోపణ.**




**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 19:** గిరిజనులు సాగు చేసుకుంటున్న కొండపోడు భూముల పట్టాల పంపిణీలో దీరకాలికంగా నెలకొన్న సమస్యలను అభివ ృద్ధి చేసేందుకు అధికారులు శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏలేశ్వరం, రాజవొమ్మంగి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో ఉన్న ఏలేశ్వరం మండలానికి చెందిన మర్రివీడు, జె. అన్నవరం, తూర్పు లక్ష్మీపురం గ్రామాల గిరిజనులు, రాజవొమ్మంగి అరెస్టు అయింది పరిధిలో ఉన్న మెట్టు చింత, బాపన్న తదితర గ్రామాల గిరిజనులు ఎదుర్కొంటున్న ఆర్.ఓ.ఎఫ్.ఆర్ (హక్కుల గుర్తింపు) డి పట్టాల సమస్యలపై నిర్వహించిన ప్రజా దర్బారు కు కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభమ్ నొక్వాల్ , ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ , పెద్దాపురం ఆర్డీవో శ్రీరమణి పాల్గొని గిరిజనులు ఎదుర్కొంటున్న కొండపోడు పట్టాల పంపిణీ సమస్యలను, రికార్డులను క్షుణంగా పరిశీలించారు. అనంతరం ప్రజాదర్బార్ లో పాల్గొన్న గిరిజనుల సమస్యలు చెప్పమని అధికారులు కోరారు. దశాబ్దాలుగా సాగు చేసుకుంటున్న భూములకు సంబంధించి తమకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ , డి పట్టాలు మంజూరు చేయాలని గిరిజనులు అధికారులను కోరారు. భూములపై హక్కులు ఉన్నప్పటికీ పట్టాలు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని అధికారులకు, ఎమ్మెల్యేకు విన్నవించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ, గిరిజనుల సమస్యలను సాధ్యాసాధ్యాల మేరకు సమగ్రంగా పరిశీలించి, అర్హులైన వారికి న్యాయం జరిగేలా పట్టాలు మంజూరు చేయాలని అధికారులను కోరారు. కొండపోడు భూములపై సమగ్ర విచారణలు నిర్వహించి అర్హత ఉన్న గిరిజనులకు ఆర్.ఓ.ఎఫ్.ఆర్ , డి పట్టాలు మంజూరు చేస్తామని అధికారులు స్పష్టం చేశారు.

కాగా ఏలేరు రిజర్వాయర్ నిర్మాణం తర్వాత ఒంపులకు గురైన గ్రామాలకు చెందిన గిరిజనులు, ఎస్సీ, బీసీ, రైతు కూలీలు మర్రివీడు, జె అన్నవరం, పరిమితడక ప్రాంతాల్లో ఉంటున్నామని, మూడు దశాబ్దాలుగా ఇదే ప్రాంతంలో ఉన్న అటవీ ప్రాంతాల్లో కొండపోడులలో వ్యవసాయం చేసు కుంటూ జీవనం సాగిస్తున్నామని అధికారుల ద ృష్టికి తీసుకువచ్చారు. దశాబ్దాలుగా కొండపోడు భూముల హక్కుదారుల గుర్తింపులో రాజకీయం చోటు చేసుకుంటుందని ఆరోపించారు. నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతుందని సభాముఖంగా పలువురు గిరిజనులు, ఏలేరు నిర్వాసితులు కన్నీటి పర్యాంతమై ఆవేదన చెందారు. ఇకనైనా రాజకీయాలను పక్కనపెట్టి నిజమైన లబ్ధిదారులు గుర్తించి తమకు న్యాయం చేయాలని ఎమ్మెల్యే ను వేడుకున్నారు.

అలాగే మర్రి వీడు ప్రాంతంలో గల పల్లె పాకలు గ్రామంలో 152 కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని వీరి పిల్లలు సుమారు 120 మంది మర్రివీడు పాఠశాలలో చదువుకుంటున్నారు అని, వర్షాకాలంలో వీరందరినీ పడవలపై స్కూళ్లకు తీసుకెళ్లడం ప్రమాదంగా ఉందన్నారు. అయితే ఫారెస్ట్ కొండ దిగువ ప్రాంతం నుండి రహదారి నిర్మాణానికి ఫారెస్ట్ అధికారులు అనుమతి ఇచ్చేలా చూడాలని, దానికి బదులుగా వారికి తమ గ్రామంలో గల భూములను ఫారెస్ట్ పెంచడానికి అధికారులకు ఇస్తామని గ్రామ ఎక్స్ సర్పంచ్ చింతలపాటి బుజ్జి రాజు , పాస్టర్ జాకోబ్ అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి ఆయా ప్రాంతాల ప్రజలు, నాయకులు తరలివచ్చారు.

# జొన్నాడ-రావులపాలెం గౌతమీ వంతెనల తనిఖీలు



**రావులపాలెం పెన్ పవర్ డిసెంబర్ 19 :** గౌతమీ నదిపై ఆలమూరు మండలం జొన్నాడ-రావులపాలెం మధ్యలో ఉన్న కొత్త, పాత వంతెనల గడ్డర్స్ పనితీరును శుక్రవారం సాంకేతిక బృందం సవివరంగా తనిఖీ చేసింది. వంతెనల భద్రత, దృఢత్వం నిర్ధారించేందుకు ఏడాదికోసారి నిర్వహించే ఈ తనిఖీలు భాగంగా ఈ పరిశీలనలు చేపట్టారు. ప్రత్యేక సాంకేతిక యంత్రాల సహాయంతో వంతెనల అడుగుభాగానికి వెళ్లిన బృందం, పిల్లర్లపై అమర్చిన గడ్డర్స్ వాహనాల రాకపోకల సమయంలో ఎలా స్పందిస్తున్నాయన్న అంశాన్ని పరిశీలించింది. గడ్డర్స్‌లో యాక్షన్ (కదలికలు) స్థాయిని గుర్తించి, ఎక్కడైనా లోపాలు ఉన్నాయా అనే దానిపై సవివరంగా పరిశీలించారు.

ఈ సందర్భంగా గడ్డర్స్ కదలికలను ఫోటోలు, వీడియోల రూపంలో నమోదు చేశారు. ఈ తనిఖీల వివరాలను జాతీయ రహదారుల అథారిటీకి నివేదికగా అందజేస్తామని, ఆ నివేదిక ఆధారంగా అవసరమైన మరమ్మతులు, నిర్వహణ పనులు చేపడతారని సాంకేతిక బృంద ప్రతినిధులు తెలిపారు.

గత కొద్ది రోజులుగా ఒడిశా రాష్ట్రం బరంపురం నుంచి వచ్చిన ప్రత్యేక సాంకేతిక బృందం వివిధ ప్రాంతాల్లోని వంతెనలను ఇదే తరహాలో తనిఖీ చేస్తున్నట్లు వారు వివరించారు. ఈ తనిఖీలతో వంతెనల భద్రత మరింత బలపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు

# ఐదు సంవత్సరములలో పిల్లలకు పల్స్ పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి

## వైద్యాధికారి కె.వి నరేష్

**గండేపల్లి, పెన్ పవర్ డిసెంబర్, 19:**ఐదు సంవత్సరములలో పిల్లలకు వలసి పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి కేవీ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో మాట్లాడుతూ ఈనెల 21వ తేదీ ఆదివారం ప్రతి గ్రామంలోనూ పల్స్ పోలియో చుక్కలు వేసే కార్యక్రమం నిర్వహిస్తారని అన్నారు. తప్పనిసరిగా 0 నుండి 5 సంవత్సరముల లోపు పిల్లలందరికీ పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. అంతేకాకుండా ఇంతకుముందు పోలియో చుక్కలు వేయించినప్పటికీ ఈ అదనపు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలని అన్నారు. ఆదివారం ఒక్కరోజే ఈ కార్యక్రమంలో కాకుండా 22, 23 తేదీలలో వైద్య ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు గృహ సందర్శనాలు చేసి ఎవరైనా ఐదు సంవత్సరముల లోపు పిల్లలు పోలియో చుక్కలు వేయించుకోకుండా ఉంటే వారికి వేస్తారని తెలిపారు. గండేపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సంబంధించి 12 గ్రామాలలో సున్నా నుండి ఐదు సంవత్సరముల లోపు పిల్లలు 2500 మందికి 26 పోలియో బూతుల ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ కె.వి నరేష్ కోరారు.



## మావుళ్ళమ్మ తల్లికి ప్రత్యేక అలంకరణ...



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 19:**కాట్రేనికోన గ్రామంలో వేం చేసి యున్న మావుళ్ళమ్మ తల్లికి మార్గశిర మాసం 5వ శుక్రవారం సందర్భంగా అరటి ఆకుల, మరియు పూలమాలలతో అలంకరణ చేయడం జరిగింది. ఉదయం 9 గంటల నుండి అమ్మవారికి కుంకుమార్చన మరియు పూజా కార్యక్రమాలు జరుపబడును. అనంతరం ఆలయం వద్ద ప్రసాద వితరణ జరుగును, ఈరోజు ప్రసాదానికి దాతలు ఆణివిళ్ళ శేష సాయి, బాలా శ్రీనివాస్, గ్రంధి నాగబాబు తదితరులు పాల్గొన్నారు...

## అక్వా డైరెక్టర్ విత్తనాల బుజ్జి తో ఆత్మీయ కలియిక...



**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 19:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అక్వా కల్చర్ బోర్డు డైరెక్టర్ గా ఇటీవల అమరావతిలో ప్రమాణస్వీకారం చేసి సొంత గ్రామమైన కాట్రేనికోనకు చేరిన విత్తనాల నాగశ్రీనివాస్(బుజ్జి) నీ కలిసిన పెనుమల్లె టీడీపీ శ్రేణులు. ఈసందర్భంగా అక్వా డైరెక్టర్ ను కలిసిన టీడీపీ మాజీ ఎంపిటిసి చీకురుమెల్లి చక్రధర్ టీమ్ సభ్యులు విత్తనాల నాగశ్రీనివాస్ కు పూలమాలలు వేసి దుస్సాలవాలుతో సత్కరించారు. ఎంతో ఆత్మీయతో కలిసి శుభాకాంక్షలు తెలియచేసిన సహచర తెదేపా పార్టీ శ్రేణులతో ఆత్మీయ ఆలింగనం చేసుకకుని, పార్టీలో కస్టపడి పనిచేస్తే చిన్నవారికైనా కుల,మత బేధాలు లేకుండా పార్టీ సమూచితస్థానం కల్పిస్తుందని విత్తనాల బుజ్జి సహచర పార్టీశ్రేణులకి తెలిపారు. కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి మరియు నీటిసంఘం ఉపాధ్యాక్షులు చీకరుమల్లి చక్రధర్ రావు,టీడీపీ సీనియర్ నాయకులు కాండ్రేగులు సత్యప్రసాద్,మట్ట రమేష్ గౌడ్,పినిపే చంటి, చీకురుమెల్లి భీమరావు,అయితాబత్తుల సతీష్. కుంచే మోహన్ తదితరులు పాల్గొన్నారు...

## బోల్తాపడ్డ బొలెరో వాహనం



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 19:**మండల పరిధిలోని వంగలపూడి గ్రామ సమీపంలో బోలెరో వాహనం బోల్తా పడి ఘటన శుక్రవారం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం వంగలపూడి గ్రామం నుంచి. రామచంద్రపురం వైపుకు బొలెరా వాహనంలో లైటింగ్ సామాగ్రి తరలిస్తుండగా ప్రమాదం చోటు చేసుకుంది. డ్రైవర్ మద్యం మత్తు వల్లే ఈ ప్రమాదం జరిగిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. దీనివల్ల రోడ్డు రవాణాకు అంతరాయం ఏర్పడడంతో ఘటన స్థలానికి పోలీసులు చేరుకుని రవాణా కు అంతరాయం లేకుండా చర్యలు తీసుకున్నారు. యువత మైనర్లు మద్యం మత్తులో వాహనాలను నడపడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని డ్రైవింగ్ లైసెన్స్ సంబంధిత పత్రాలు లేకుండా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయని దీనిపై రవాణా శాఖ అధికారులు ముమ్మరంగా వాహనాలు తనిఖీలు చేపట్టాలని వాహనదారులు కోరుతున్నారు.

## ఏజెన్సీ యువతకు ప్రైవేట్ రంగంలో ఉపాధి అవకాశాలు



ఐటీడీఏ పీఓ స్మరణ్ రాజ్

**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:**ఏజెన్సీ ప్రాంతంలో చదువుకున్న గిరిజన యువతి యువకులకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు కల్పించేందుకు సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుపుతున్నట్లు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి స్మరణ్ రాజ్ తెలిపారు. శుక్రవారం రంపచోడవరం స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలో ఉన్న స్కిల్ డెవలప్మెంట్ కార్యాలయాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ అమలవుతున్న నైపుణ్యాభివృద్ధి కార్యక్రమాలు, యువతకు అందిస్తున్న శిక్షణ వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ ప్రాంతంలో చదువుకున్న గిరిజన యువతి యువకులకు ఏయే ప్రైవేట్ రంగాల్లో ఉపాధి అవకాశాలు ఉన్నాయో, వాటి కోసం ఎవరెవరితో సంప్రదింపులు జరుగుతున్నాయో వివరాలను ఆయన ఆరా తీశారు. యువతకు వారి విద్య, నైపుణ్యాలకు అనుగుణంగా ఉద్యోగ అవకాశాలు లభించేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. భవిష్యత్తులో ఏజెన్సీ ప్రాంత యువతకు ప్రైవేట్ సెక్టార్లలో ఉపాధి అవకాశాలు మరింతగా కల్పించే దిశగా తగిన చర్యలు చేపడతామని ఐటీడీఏ పీఓ స్మరణ్ రాజ్ స్పష్టం చేశారు.

# పోలియో చుక్కలు వేయించాలి

**జీలుగుమిల్లి, పెన్ పవర్, డిసెంబర్ 19:** 5 సంవత్సరాల లోపు పిల్లలకు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించాలి అని పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సూచించారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పోస్టర్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వాలు, ప్రజల సహకారంతో పోలియో కేంద్రాలకు ఆదివారం తీసుకువెళ్లి చుక్కలు వేయించాలని అన్నారు. అదేవిధంగా మానసిక ఒత్తిడిని తగ్గించుకొని ఉల్లాసవంతమైన ఆరోగ్యవంతమైన జీవనాన్ని పొందడానికి ధ్యానం ముఖ్యమని అన్నారు. ఆదివారం ప్రపంచ ధ్యాన దినోత్సవం పురస్కరించుకొని కామయ్యపాలెంలో ధ్యాన కార్యక్రమం కి ప్రజలందరూ హాజరై




సద్వినియోగం చేసుకొని తమ మానసిక ఆరోగ్యాన్ని, మెరుగుపరుచుకోవాలని కోరారు.

# వెదురు ఉత్పత్తుల ద్వారా ఆర్థిక అభివృద్ధి



## ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి స్మరణ రాజ్

**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 19 :**ఏజెన్సీలో వెదురుతో తయారుచేసిన ఉత్పత్తుల అభివృద్ధికి ప్రోత్సహించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ పేర్కొన్నారు. శుక్రవారం రంపచోడవరం మండలం సూర్లవాడ గ్రామంలో గిరిజనులు తయారుచేసిన వెదురు పరికరాలకు సంబంధించిన సమావేశమునకు రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి ముఖ్యఅతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి స్మరణ్ రాజ్ మాట్లాడుతూ ఈ ప్రాంతంలోని గిరిజనులు తయారుచేసిన వెదురు పరికరాలు మైదాన ప్రాంతంలో వెలుగు ద్వారా కొనుగోలు చేసే విధంగా తగు చర్యలు చేపట్టడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ ప్రాంతంలోని గిరిజనులకు వెదురు పరికరాలు తయారు చేసే విధంగా అవసరాన్ని బట్టి శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రాంతంలో వెదురు పరికరాలు ఎంతమంది తయారు చేయుచున్నది తయారుచేసిన పరికరాలు మార్కెట్కు ఏ విధంగా తరలించుచున్నది ఆయన ఆరా తీశారు. వెదురు ద్వారా తయారుచేసిన పరికరాలను ప్రాజెక్ట్ అధికారి పరిశీలించారు.

ప్రాజెక్ట్ అధికారి వారి వెంట వెలుగు ఏపీ డి దేగలయ్య,ఎపిఎం. జి.కిషోర్,రామరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆదిత్య స్కూల్ ఆఫ్ ఫార్మసి లో ముగిసిన రెండు రోజుల వర్క్ షాప్

**గండేపల్లి , పెన్ పవర్ డిసెంబర్, 19:** గండేపల్లి మండలం సూరంపాలెం: ఆదిత్య యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో 18 డిసెంబర్ 2025 నుంచి 19 డిసెంబర్ 2025 వరకు రెండు రోజుల నేషనల్ లెవెల్ వర్క్ షాప్ విజయవంతంగా నిర్వహించడమైనది అని ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో చాన్సలర్ డా. శ్రీనివాస్ రెడ్డి తెలియజేశారు. ఈ వర్క్ షాప్ ముఖ్య అతిథిగా వై.ఎం.సి లాబ్స్, హైదరాబాద్ డైరెక్టర్ డా. జి . శ్రీనివాస రావుహాజరయ్యారు. అలాగే, ప్రో.వైస్ ఛాన్సలర్ డా. ఏ.రమేష్, డీన్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ డా. డి. సతీష్ కుమార్ పాల్గొన్నారు. మొదటి రోజు వై.ఎం.సి లాబ్స్ డైరెక్టర్ శ్రీనివాస రావు మరియు వై.ఎం.సి లాబ్స్ ఆర్ %డ% డి మేనేజర్ కె. జనార్దన్ రెడ్డి పలు అంశాలపై సమగ్రంగా వివరించారు, హెచ్. పి.ఎల్. సి ఎక్విప్మెంట్స్, సాఫ్ట్వేర్ పై హ్యాండ్ ఆన్ ప్రోగ్రాం నిర్వహించారు . రెండవ రోజు ఫ్లాష్ క్రోమోటోగ్రఫీ గురించి వివరించి హాండ్స్ ఆన్ ప్రోగ్రాం ను నిర్వహించారు. ఈ వర్క్ షాప్ కు స్కూల్ ఆఫ్ ఫార్మసీ కి చెందిన విద్యార్థులు, ప్రొఫెస్సార్స్, వివిధ కళాశాలల నుండి అనుభవజ్ఞులైన ప్రొఫెసర్లు, రీసెర్చ్ స్కాలర్స్, గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టూడెంట్స్ హాజరై తమ విజ్ఞానం, పరిశోధన అనుభవాలు



మరియు ఫార్మసీ విద్యకు సంబంధించిన అంశాలను తమ అకడమిక్ మరియు ప్రాయోగిక పరిజ్ఞానాన్ని మరింత విస్తరించుకునే విధంగా సాగింది. . ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు మరియు అధ్యాపకుల మధ్య అకడమిక్ పరస్పర చర్య పెంపొందించబడినదే కాకుండా, ఫార్మసీ విద్య లో నూతన ధోరణులు మరియు ఆధునిక విధానాలపై అవగాహన కల్పించడంలో ఈ వర్క్ షాప్ ముఖ్యమైన పాత్ర పోషించిందనీ విద్యార్థులు సంతృప్తి వ్యక్తం చేశారు.

# ర్యాలి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంపై విస్తృత అవగాహన కార్యక్రమం



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 19:** మండలంలో ర్యాలి గ్రామంలో శుక్రవారం ప్రకృతి వ్యవసాయంపై డ్వాక్రా మహిళలకు విస్తృత అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలోని వివిధ డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రసాయన రహిత సాగు వల్ల కలిగే ప్రయోజనాలు, నేల సారాన్ని కాపాడుకునే విధానాలు, ఆరోగ్యకరమైన ఆహార ఉత్పత్తి ప్రాముఖ్యతను వివరించారు. ముఖ్యంగా జీవ అమృతం తయారీ విధానాన్ని ప్రత్యక్షంగా తయారుచేసి చూపిస్తూ, ఈ జీవామృతాన్ని పెరటి తోటల్లో కూరగాయల సాగుకు పిచికారీ చేస్తే మంచి దిగుబడులు వస్తాయని తెలిపారు.

అలాగే తక్కువ ఖర్చుతో ఇంటి అవసరాలకు సరిపడా కూరగాయలను పెరటి తోటల్లోనే పండించుకోవచ్చని, దీని వల్ల కుటుంబ ఆరోగ్యంతో పాటు ఆర్థిక లాభాలు కూడా ఉంటాయని మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పి.భవాని, డిజిటల్ అసిస్టెంట్ ఆకుల వీరబాబు, గౌరి, శ్రీలక్ష్మి పాల్గొని మహిళలకు అవసరమైన సూచనలు, సందేహాలకు సమాధానాలు అందించారు.

డ్వాక్రా మహిళలు ఈ అవగాహన కార్యక్రమంపై సంతృప్తి వ్యక్తం చేస్తూ, ప్రకృతి వ్యవసాయ పద్ధతులను తమ ఇళ్లలో, పొలాల్లో అమలు చేయనున్నట్లు తెలిపారు.

## యాంటీ రాగింగ్, ఈవ్ టీచింగ్ పై విద్యార్థులకు అవగాహన




**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 19:** మండలంలోని రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం జగ్గంపేట సిఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో యాంటీ రాగింగ్, ఈవ్ టీచింగ్ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ముందుగా పాఠశాలకు 100 గజాల దూరంలో ఉన్న షాపులను పరిశీలించి సిగరెట్ ఇతర పొగాకు ఉత్పత్తులు, గంజాయి పాన్ పరాగ్ మత్తుపదార్థాలు ఉన్నాయో లేవో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఈగిల్ క్లబ్ విద్యార్థులతో మాట్లాడి ఈవ్ టీజింగ్, యాంటీ ర్యాగింగ్ ఇతర శాంతిభద్రతల విషయాలపై ఆరా తీశారు. శక్తి యాప్, 100, 112, కాకినాడ జిల్లా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9494933233 నెంబర్ కోసం వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శేఖర్, పిసి దుర్గాప్రసాద్, హెచ్ఎం నాగరాజు, పిడి సత్యనారాయణ, స్కూల్ అసిస్టెంట్ ఎ.సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

## పరిమితికి మించి ఇసుక రవాణా చేస్తున్న మూడు ఇసుక లారీలను సీజ్ చేసిన టాస్క్ ఫోర్స్ అధికారులు




**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 19:**ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించి, పరిమితికి మించి ఇసుకను తరలిస్తున్న మూడు లారీలను జిల్లా సాండ్ టాస్క్ ఫోర్స్ అధికారులు సీజ్ చేశారు. శుక్రవారం జరిగినాడు ఈ తనిఖీల్లో భాగంగా వివరాలను టాస్క్ ఫోర్స్ ఎస్సై కే. ఆంజనేయులు వెల్లడించారు. తూర్పుగోదావరి జిల్లా తాళ్లపూడి మండలం ప్రక్కిలంక ఇసుక ర్యాంపు నుండి బయలుదేరిన మూడు లారీలు, సీతానగరం మండలంలోని రఘుదేవపురం ర్యాంపు మీదుగా వెళ్తుండగా టాస్క్ ఫోర్స్ అధికారులు బొబ్బిల్లంక వద్ద అడ్డుకున్నారు. ఈ లారీలలో సుమారు 60 టన్నుల కంటే ఎక్కువ ఇసుక ఉన్నట్లు అధికారులు గుర్తించారు. నిబంధనల ప్రకారం పరిమితికి మించి రవాణా చేస్తున్న లారీలను అదుపులోకి తీసుకుని సీతానగరం పోలీస్ స్టేషన్కు తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై ఆంజనేయులు మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 43, 49 ప్రకారం ఇసుక రవాణాలో కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని తెలిపారు. ఇసుక తవ్వకాలు, నిల్వ, రవాణాపై స్పష్టమైన మార్గదర్శకాలను నిర్దేశిస్తుంది అని రవాణా సమయంలో లారీ సామర్థ్యాన్ని బట్టి నిర్దేశించిన పరిమితిలోనే లోడు ఉండాలి. అక్రమ రవాణా, నిబంధనల ఉల్లంఘించి రవాణా చేస్తే విధించాల్సిన జరిమానాలు, వాహనాల సీజింగ్, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. అధిక లోడు వల్ల రహదారులు దెబ్బతినడమే కాకుండా ప్రమాదాలకు అవకాశం ఉంటుందని, అందుకే ఈ జీవోల ప్రకారం కఠినంగా వ్యవహరిస్తున్నామని ఎస్సై స్పష్టం చేశారు. అనుమతించిన దానికంటే ఎక్కువ లోడుతో ప్రయాణించే వాహనాలపై నిరంతరం నిఘా ఉంటుందని తెలిపారు.

## ముగ్గురు ముద్దాయిలకు 15 నెలలు జైలు శిక్ష

**గండేపల్లి, పెన్ పవర్ డిసెంబర్ 19:**మండలంలో వ్యవసాయ భూముల్లో గల ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి కాపర్ వైర్ దొంగతనాలకు పాల్పడిన ముగ్గురు వ్యక్తులకు 15 నెలలు జైలు శిక్ష పడినట్లు సీఐ వై ఆర్ కె శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ విజయనగరం కు చెందిన టాక్ నరసింహ సింగ్ (29), విజయనగరం జిల్లాకు చెందిన పున్నాన తేజ (26) విజయనగరం జిల్లాకి చెందిన (25) అనే వ్యక్తులు గండేపల్లి మండలంలో బొర్రంపాలెం, గండేపల్లి, మురారి గ్రామాల పంట పొలాల్లో వ్యవసాయ బోర్లా ట్రాన్స్ఫార్మర్లను పగలగొట్టి కాపుర వైరు దొంగతనాలకు పాల్పడ్డారన్నారు. వీరికి ఒక్కొక్కరికి 15 నెలలు చొప్పున చేలు శిక్ష విధించడం జరిగిందని తెలియజేశారు. వీరికి పెద్దాపురం గౌరవ జూనియర్ సివిల్ జడ్జ్ మరియు జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెరిస్ట్రేట్ శ్రీమతి ఎల్ .దేవీరతకుమారి ఈ శిక్ష విధించినట్లు తెలియజేశారు.

అరెస్టు చేసిన 29 రోజుల లోపే కట్టిన శిక్ష పడే విధంగా చర్యలు తీసుకున్న గండేపల్లి ఎస్సై శివ నాగబాబు వారి సిబ్బందిని అభినందించారు.

## జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ లో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులు పతకాల పంట



**గండేపల్లి, పెన్ పవర్, డిసెంబర్, 19:**బొమ్మూరు పాలిటెక్నిక్ కళాశాల లో ఈ నెల 16, 17 మరియు 18 తేదీల్లో నిర్వహించిన జిల్లా స్థాయి ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్–2025 లో ఆదిత్య పాలిటెక్నిక్ విద్యార్థులు 10 బంగారు, 6 రజతం 6 కాంస్యము పతకాలతో మొత్తం 22 పథకాలు సాధించినట్లు ఆదిత్య యూనివర్సిటీ ప్రో.ఛాన్సలర్ మరియు ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డా. ఎన్ సతీష్ రెడ్డి తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ జి అవినాష్ కు అథ్లెటిక్స్ విభాగంలో ఇండివిడ్యువల్ ఛాంపియన్షిప్ మరియు పురుషుల విభాగంలో ఆదిత్య పాలిటెక్నిక్ కు అథ్లెటిక్స్ ఓవర్ ఆల్ ఛాంపియన్షిప్ సాధించారు అని తెలియజేశారు. దీనితో పాటు గేమ్స్ విభాగంలో కబడ్డీ విజేతలుగా, మహిళల వాలీబాల్ లో ద్వితీయ స్థానం, చెస్ ద్వితీయ స్థానం, మహిళా బ్యాడ్మింటన్ లో ద్వితీయ స్థానం, పురుషుల బాల్ బ్యాడ్మింటన్ త ృతీయ స్థానం, పురుషుల బ్యాడ్మింటన్ త ృతీయ స్థానం సాధించినట్టు తెలియజేశారు. ఆదిత్య పాలిటెక్నిక్ ఫిజికల్ డైరెక్టర్ చిట్టూరి మురళీమోహన్, కె శేఖర్ రెడ్డి లను ఆయన అభినందించారు. ఈ సమావేశంలో ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రొ చాన్సలర్ డా . యం శ్రీనివాస రెడ్డి, ఆదిత్య పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ ఎస్ టి వి ఎస్ కుమార్, డీన్ ఎ వి మాధవరావు, అసోసియేట్ డీన్ పొన్నాడ శ్రీనివాస్ మరియు వివిధ విభాగ అధిపతులు పాల్గొన్నారు.

## చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత



**సీతానగరం, పెన్ పవర్, డిసెంబర్ 19:**చిన్నారులకు పోలియో చుక్కలు వేయించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఏవీకే చైతన్య తెలిపారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ డిసెంబర్ 21 తేదీన జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో సీతానగరం మండలంలో ఐదు సంవత్సరల లోపు ఉన్న5863 మంది పిల్లలకు పోలియో చుక్కలు వేయడం జరుగుతుందని దీని పై మండలంలో అన్ని గ్రామాల్లో పోలియో చుక్కలు వేయడానికి మొత్తం 37 బూతులు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక మొబైల్ టీం ఏర్పాటు చేయడం జరిగిందనిఈ కార్యక్రమంలో 162 మంది వైద్య ఆరోగ్య సిబ్బంది మరియు ఐసిడిఎస్ సిబ్బంది పాల్గొంటున్నారని ఆదివారం నాడు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయించాలని తెలిపారు.

## ఉపాధి హామీ పేరు మార్పు చేయడంపై కాంగ్రెస్ నాయకులు నిరసన



**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు19 :**మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్చడం పై అంబాజీపేట మండల కాంగ్రెస్ నాయకులు బీజేపీ ప్రభుత్వం పై నిరసన వ్యక్తం చేసారు. శుక్రవారం ఉదయం అంబాజీపేట లో మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం జరిగింది ఈ సమావేశం లో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ 99 మంది విపక్ష ఎం.పి లు ఈ పథకం పేరు మార్పు పై అర్ధరాత్రి వరకు చర్చించినా ముజువాణి ఓటుతో బిల్లు ను పాస్ చేసుకున్న మ బీజేపీ ప్రభుత్వం అని నన్నారు. 20 సంవత్సరాలు క్రితం యుపిఏ ప్రభుత్వం పేదల అభ్యున్నతిని కోసం మహాత్మ గాంధి జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పధకాన్ని ప్రవేశపెడితే ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం ఆ పధకాన్ని త ృంగలో తొక్కి పేరు మార్చి వికసిత్ భారత్ గేరంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజివికా మిషన్ (జి రామ్ జి )గా మార్చి గాంధీని మరోసారి బీజేపీ ప్రభుత్వం హత్య చేసింది అన్నారు. ఈ పథకం కాంగ్రెస్ హయాంలో పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులతో అమలు చేసేదని కానీ ఇప్పుడు 60% కేంద్రం 40% రాష్ట్రాలు నిధులు కేటాంచాలని చట్టాన్ని తీసుకురావడం చాలా బాధాకరమైన విషయం అని అన్నారు. బీజేపీ ప్రభుత్వం పేదలకు అండగా ఉండకుండా దోపిడీ దారులకు, కార్పొరేట్ వ్యక్తులు కు అండగా ఉంటుందని విమర్శించారు. ఈ కార్యక్రమం లో మాచవరపు శివన్నారాయణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు నెల్లి వెంకటరమణ, మూలపర్తి మెహనరావు, మహమ్మద్ ఇస్మాయల్, అదుర్తి నారాయణ మూర్తి పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 21న రంపచోడవరంలో మెగా మెడికల్ క్యాంపు

**ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి, మాజీ డీజీపీ రాజేంద్ర కుమార్**



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:** ఈ నెల 21వ తేదీ ఆదివారం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రంపచోడవరం వైటీసీ (యూత్ ట్రైనింగ్ సెంటర్)లో మెగా మెడికల్ క్యాంపును నిర్వహించనున్నట్లు రంపచోడవరం శాసనసభ్యులు, లెజిస్లేటివ్ చైర్మన్ మిరియాల శిరీష దేవి, రిటైర్డ్ డీజీపీ రాజేంద్ర కుమార్ తెలిపారు. శుక్రవారం రంపచోడవరం యూత్ ట్రైనింగ్ సెంటర్లో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం వారు మాట్లాడారు. ఈ మెగా మెడికల్ క్యాంపు కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి భువనేశ్వరి దేవి హాజరవుతారని తెలిపారు. ఆదివారం ఉదయం 9.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ మెడికల్ క్యాంపులో జనరల్ మెడిసిన్, కార్డియాలజీ (హార్ట్ చెకప్, బీపీ, శ్వాస సమస్యలు), నెఫ్రాలజీ (కిడ్నీ పనితీరు పరీక్షలు, ఇనాక్షన్లు), ఆర్థోపెడిక్స్ (ఎముకలు, కీళ్ల, నడుము, మెడ నొప్పులు, ఫ్రాక్చర్లు), యూరాలజీ (మూత్ర, రాళ్ల సమస్యలు), ఆంకాలజీ (నోటి, బ్రెస్ట్, గరాశేయ క్యాన్సర్ స్క్రీనింగ్), డెర్మటాలజీ (చర్మ వ్యాధులు), పల్మనాలజీ (ఆస్తమా, ఊపిరితిత్తుల పరీక్షలు), ఈఎన్టీ (చెవి, ముక్కు, గొంతు సమస్యలు), దంత వైద్యం, మహిళల వైద్యం (గరిణీ పరీక్షలు, హార్మోన్ సమస్యలు), పిల్లల వైద్యం (చెకప్, టీకాలపై అవగాహన) వంటి విభాగాల్లో నిపుణుల ద్వారా వైద్య పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జీఎస్ఎల్ %డ% జీఎస్ఆర్ ఆసుపత్రుల సహకారంతో అనుభవజ్ఞులైన వైద్య నిపుణులు సేవలందించి, అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ ప్రాంతంలో వివిధ రకాల వ్యాధులు, దీరకాలిక ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. మెగా మెడికల్ క్యాంపుకు హాజరయ్యే వారికి భోజన, త్రాగునీరు వంటి సౌకర్యాలు కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను అధికారులు, నిర్వాహకులు సమగ్రంగా పరిశీలించినట్లు వారు వెల్లడించారు.

## ధనుర్మాస శుక్రవారం వాడపల్లి వెంకటేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి



**ఆత్రేయపురం పెన్ పవర్ డిసెంబర్ 19:**కోనసీమ తిరుమలగా పేరుగాంచిన వాడపల్లి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి ఆలయంలో ధనుర్మాసం సందరరేగా శుక్రవారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ధనుర్మాసం శుక్రవారానికి ఉన్న విశేషతను పురస్కరించుకుని తెల్లవారుజామున నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందరరేగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ప్రత్యేక అలంకరణ చేసి ధూప సేవను అత్యంత వైభవంగా నిర్వహించారు. అర్చకులు వేద మంత్రోచ్ఛారణల మధ్య స్వామివారికి సేవలు అందించగా, భక్తులు దీపారాధనలో పాల్గొని తమ మొక్కులు తీర్చుకున్నారు. ధూప సేవ అనంతరం స్వామివారి దర్శనానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. అనంతరం ధనుర్మాసోత్సవాల్లో భాగంగా శ్రీ గోదా అమ్మవారి గ్రామోత్సవ కార్యక్రమం భక్తి పారవశ్యంతో సాగింది. అమ్మవారిని పల్లకీలో ఆలయ మాడ వీధులో ఊరేగించగా, మహిళలు మంగళహారతులు ఇచ్చి పూజలు నిర్వహించారు. హారతి, భజనలు, నామస్మరణల మధ్య గ్రామోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఉట్టిపడేలా చేసింది.

ఈ కార్యక్రమాల్లో ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది సమన్వయంతో ఏర్పాట్లు నిర్వహించగా, పరిసర గ్రామాల నుంచి వచ్చిన భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ స్వామి వారి దర్శనంతో పాటు గోదా అమ్మవారి ఆశీస్సులు పొందారు. ధనుర్మాస పూజలతో గ్రామంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది.

## వరికుప్పకు నిప్పు పెట్టిన దుండగులు



**వై రామవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:** ఆరు కాలం కష్టపడి పండించిన పంట చేతికి అందే సమయంలో గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి వరికుప్పకు నిప్పు పెట్టారని మండల టిడిపి అధ్యక్షులు పొత్తూరు కాంతారెడ్డి తెలిపారు.

ఈయన తెలిపిన వివరాల ప్రకారం చవిటి దిబ్బల గ్రామానికి చెందిన జర్తా సోమరాజు దేవర మాడుగుల గ్రామానికి చెందిన పొలంలో రెండు ఎకరాల వరి పంట వేశారని అన్నారు. పంట కోసి కుప్ప వేసారని తెలిపారు. ఎవరో గుర్తు తెలియని దుండగులు గురువారం రాత్రి కుప్పకు నిప్పు పెట్టారని, మొత్తం వరికుప్ప కాలి బూడిద అయిందని తెలిపారు. కూటమి ప్రభుత్వం రైతును అన్ని విధాలా ఆదుకుంటుం దని భరోసా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే,అగ్రికల్చరల్ ఆఫీసర్ ద ృష్టికి తీసుకెళ్లడం జరిగిందని తెలిపారు. వీఆర్వో సంఘటన జరిగిన స్థలాన్ని పరిశీలించి అధికారులకు తెలియజేస్తామని వెళ్లారని అన్నారు.

## ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించాలని ఐటీడీఏ వద్ద ధర్నా

**ఐటీడీఏ పీవో కి వినతి...**




**గంగవరం రంపచోడవరం పెన్ పవర్ డిసెంబర్19:** తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు నినాదాలు చేస్తూ సిఐటియు రంపచోడవరం జిల్లా కార్యాలయం నుండి ఐటీడీఏ వరకు సిఐటియు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఐటీడీఏ పీవో కి సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందించారు. సానుకూలంగా స్పందించి మీ సమస్యలు పరిష్కారానికి క ృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సందరరేగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కే శాంతి రాజు మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరముల నుండి ఫీల్డ్ అసిస్టెంట్లుగా విధులు నిర్వహిస్తున్న ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉపాధి కూలీలకు ఆర్థిక భరోసా కల్పిస్తూ గ్రామపంచాయతీ స్థాయిలో సుస్థిర శాశ్వత వనరులు ఏర్పాటు, గ్రామాల అభివ ృద్ధికి తోడ్పడుతున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకం దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ని మొదటి స్థానంలో నిలబెట్టడంలో ఫీల్డ్ అసిస్టెంట్లు క ృషి ఎంతో కీలకమైనదని ఆయన అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇస్తున్న వేతనం నెలకు 5745లతో కుటుంబాలు బ్రతకడం కనాకష్టంగా మారిందని వారి కుటుంబాలను పస్తుల నుండి కాపాడేందుకు కనీస వేతనంగా 26,000 చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రంలో తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే తమ సమస్యలు తీరుతాయని ఫీల్డ్ అసిస్టెంట్లు భావించినప్పటికీ కానీ గత ప్రభుత్వం లో జరిగినట్లుగానే గత ఏడాది కాలంలో ఫీల్డ్ అసిస్టెంట్ల అక్రమ తొలగింపులు పెద్ద ఎత్తున జరిగాయని ఆయన అన్నారు. ఇలాంటి ఒత్తిడిలా వలన ఫీల్డ్ అసిస్టెంట్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని హత్యలకు గురవుతున్నారని అనేక చోట్ల బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారని దీనితో ఫీల్డ్ అసిస్టెంట్లు నిత్యం అభద్రతతో బ్రతుకు లీడుస్తున్నారని అన్నారు. కావున ఫీల్డ్ అసిస్టెంట్ల పై రాజకీయ వేధింపులు అరికట్టి ఉద్యోగ భద్రత కల్పించాలని, వారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని ఈ సందరరేగా ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీల్డ్ అసిస్టెంట్లకు కనీస వేతనం 26,000 చెల్లించాలని, విధి నిర్వహణలో ప్రమాదవసత్తు అంగవైకల్యం మరణించిన కుటుంబాలకు ఎక్స్గ్రేషియా 25 లక్షల కల్పించాలని, కుటుంబ సభ్యులలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని, అర్హత అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతులు కల్పించాలని, పక్క గ్రామాలలో చేయించిన పని దినాలను వర్కు చేయించిన ఎపియాలకు కలపాలి, ఎన్ ఎం ఎస్ భవన్ ఇతర యాప్ల ఫైవ్ జిబి నెట్వర్క్ యాప్ లు వాడుతున్న సందరరేగా కొత్త మొబైల్ 5జి సిమ్ కార్డ్స్ ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇవ్వాలని కూలీలకు బకాయి వేతనాలు వెంటనే చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ లు యూనియన్ నాయకులు మడి శ్రీనుబాబు దొర, కారం రామక ృష?, పత్రి వెంకటగిరి, సారపు బాపన దొర, కే సత్తిబాబు, వి మోహన్ రెడ్డి, కారం శాంత కుమారి. కత్తుల సోమిరెడ్డి. కత్తుల మంగిరెడ్డి. గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఈతపల్లి సిరిమల్లి రెడ్డి తదితర ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## యూటీఎఫ్ నాలుగవ నూతన కౌన్సిల్ సమావేశం



**తాళ్లపూడి, పెన్ పవర్, డిసెంబర్ 19:**ఈ నెల 21 వ తేదీన యూటిఎఫ్ తూర్పుగోదావరి జిల్లా నాలుగవ నూతన కౌన్సిల్ సమావేశం తాళ్ళపూడి మండలం బల్లిపాడులోని కాకర్ల కళ్యాణ మండపంలో జరుగుతున్నదని ఉపాధ్యాయులు, కార్యకర్తలు అందరూ హాజరై ఈ సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కార్యదర్శి డి.మనోజ్ కుమార్ కోరారు. అలాగే ప్రభుత్వం వెంటనే సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నుంచి మినహాయించే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మండల శాఖ అధ్యక్షులు బి.శంకర్ మాట్లాడుతూ ఏకోపాధ్యాయ పాఠశాల ఉపాధ్యాయులకు సెలవుల సమస్యను పరిష్కరించాలని, పదవ తరగతి కార్యాచరణ ప్రణాళికలో ఆదివారాలు, పండగ సెలవులు మినహాయించాలని, 2025 బదిలీలలో రిలీవ్ కాని వారిని రిలీవ్ చేయాలని కోరారు. ఆర్థిక బకాయిలను చెల్లించాలని, జీవో నెంబర్ 57 ప్రకారం 2003 డీఎస్సీ వారికి వెంటనే నూతన పెన్షన్ విధానం అమలు చేయాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా ఆడిట్ మెంబెర్ ఎం.రవి, ప్రధాన కార్యదర్శి టి.క్రాంతికుమార్, కోశాధికారి టి.వెంకటరమణ, జిల్లా కౌన్సిల్ సభ్యులు బి.విజయబాబు, సిహెచ్.శ్రీనివాస్, ఎఫ్.డబ్ల్యూ.ఎస్ సెక్రటరీ డి రాము తదితరులు పాల్గొన్నారు.

## పల్స్ పోలియోపై విస్తృత స్థాయి సమావేశం...



**అడ్డతీగ,ల పెన్ పవర్, డిసెంబర్ 19 :**శుక్రవారం అడ్డతీగల మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో డిసెంబర్ 21 న జరగబోవు పల్స్ పోలియో కార్యక్రమం పై గ్రామ పంచాయతీ కార్యదర్శులకు, ఐసిడిఎస్ సిబ్బంది కి మరియు ఏ.ఎన్.ఎం లతో అడ్డతీగల ఎంపీడీవో కుమార్ సమావేశము నిర్వహించారు.

పల్స్ పోలియో కార్యక్రమానికి సంబంధించి అధికారులు అందరూ ప్రజలలో అవగాహన కలించాలని ఎంపీడీవో తెలిపారు. ఏ ఏ గ్రామాల్లో పల్స్ పోలియో బూత్ లు ఏర్పాటు చేస్తున్నారో అక్కడ పంచాయతీ అధికారులు తగిన ఏర్పాట్లు చేయవలసినదిగా మరియు ముందురోజే 0– 5 సంవత్సరాలలోపు పిల్లలు అందరికీ, పల్స్ పోలియో చుక్కలు వేయించాలని టామ్ టామ్ వేయించవలసిందిగా ఎంపీడీవో ఆదేశించారు. ఈ కార్యక్రమానికి అడ్డతీగల మండలంలో మొత్తం 81 సెంటర్లు వద్ద పల్స్ పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అని తెలిపారు. ప్రతి బూత్ లోనూ 4 గురు సభ్యులలో అంగన్వాడీ వర్కర్లు కూడా పాల్గొని వారి పరిధిలో గల 0– 5 సంవత్సరాలలోపు పిల్లలకు పోలియో చుక్కలు అందేలా పని చేస్తామని, ఐసిడిఎస్ సూపర్వైజర్ తెలిపారు. ప్రజలలో పల్స్ పోలియో చుక్కలు వేయడం వల్ల పోలియో వ్యాధి రాకుండా నివారించవచ్చని, అవగాహన కల్పించవలసినదిగా అధికారులకు ఆదేశాలు జారీచేశారు.

ఈ కార్యక్రమం 3 రోజులు జరుగుతుంది అని మొదటి రోజు సెంటర్స్ వద్ద,తర్వాత రెండు రోజులు ప్రతి ఇంటికి వెళ్లి సర్వే చేసి ఎక్కడైనా పిల్లల పోలియో చుక్కలు అందకపోతే వేయడం జరుగుతుంది అని ఎంపీడీవో తెలిపారు . ఈ కార్యక్రమం గ్రామాల్లోనే కాకుండా మారుమూల ప్రాంతాలలో మరియు ఇటుకబట్టిలు, కోళ్ల ఫారాలు ,చేపలచెరువుల వద్ద ఉండే నివాసాలు మరియు బస్ స్టాండ్ ల వద్ద పిల్లలు ఉంటే పోలియో చుక్కలు వేయడం జరుగుతుంది అని అన్నారు.

ప్రతి పాఠశాల లో ఉపాధ్యాయుల కు సమావేశం నిర్వహించి ఈ కార్యక్రమం గురించి చెప్పి అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల వరకు పోలియో చుక్కలు వేయడం లో తమ క ృషి అందిస్తామని మండల విద్యాశాఖాధికారి తెలిపారు .

ఈ కార్యక్రమంలో తాసిల్దార్%చీ%. దొరకయ్య , మండల విద్యాశాఖాధికారి ఎం . శ్రీనివాస్ రావ్, దుప్పులపాలెం వైద్యాధికారి ఎం .స్పందన, ఎల్లవరం వైద్యాధికారి ఎం . దేవీ ప్రియాంక, డిప్యూటీ ఎంపిడిఓ వై. గణేష్ బాబు, పాల్గొన్నారు.

## బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు మృతి తీరనిలోటు.

**-విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం నాయకులు.**

**కిర్లంపూడి,పెన్ పవర్, డిసెంబర్ 19:**బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు మ ృతి కళా రంగానికే కాకుండా, విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘానికి ఎంతో తీరని లోటని విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు అత్తిలి వీరబ్రహ్మం, మండల విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గానుగుల శ్రీనివాస్, సంఘం నాయకులుకొత్తల ప్రసాద్, దివిలి అచ్చరావు, లక్కోజు శివ పలువురు నాయకులు అన్నారు. బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు శుక్రవారం ఉదయం మ ృతి చెందారు. విషయం తెలుసుకున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు ఆయన మ ృతదేహానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ హరికథలు, బుర్రకథలు, భజన కీర్తనలు ద్వారా ఎంతోమంది కళాకారులను తయారు చేసిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. అమెరికాలో జరిగిన తానా సభలకు వెళ్లి మన దేశ సంస్క ృతి తప్పిడి గుళ్లతో పరిచయం చేసిన మహానుభావులు అన్నారు. చిల్లంగి వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణంలో ముఖ్య పాత్ర వహించిన వ్యక్తి, చిల్లంగి సుబ్రహ్మణ్యస్వామి ఆలయ నిర్మాణ కర్త, కిర్లంపూడి గ్రామంలో విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘానికి భీష్మాచార్యులుగా ఎన్నో సేవలు అందించిన కింతాడ సన్యాసిరావు లేకపోవడం సంఘానికి తీరని లోటు ఆయన అకాల మరణానికి చింతిస్తూ వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని సంక్షేమ సంఘం తరఫున వారి కుటుంబానికి ఇది తీరని లోటుగా భావిస్తూ ఆ భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని ఆ కామాక్షి అమ్మవారి, విశ్వకర్మ, బ్రహ్మంగారి ఆశీస్సులు వారి కుటుంబానికి ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నామన్నారు.



# రైతులకు ఉపయోగపడే విధంగా పరిశోధన తీసుకురావాలి.

* అప్పుడే ఆంధ్రప్రదేశ్ హార్టీకల్చర్ల హబ్ గా మారుతుంది.
* ప్రత్యేక ఆకర్షణగా నిలిచిన వై.ఎస్.ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీ స్టాల్స్.

**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 19.** రాజమహేంద్రవరం లో శుక్రవారం నిర్వహించిన ఆవిష్కరణల ప్రదర్శన లో భాగంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సమాచార సాంకేతికత మంత్రి నారా లోకేష్ డా. వై.ఎస్.ఆర్ హార్టికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను సందర్శించారు. ఈ సందరరేగా వెదురు, అరటి, చిరుధాన్యాలు, మరియు ఎండు పూల విలువ ఆధారిత జోడింపు ఉత్పత్తుల స్టాల్‌ను ఆయన ప్రత్యేకంగా పరిశీలించారు.
స్టాల్‌లో ప్రదర్శించిన ఉత్పత్తుల తయారీ విధానం, మార్కెట్ అవకాశాలు, గ్రామీణ ఉపాధి స ృష్టి సాధ్యతలపై క ృషి విజ్ఞాన కేంద్రం అధిపతి, డా. పి. విజయ లక్ష్మి ఆయనకు వివరించారు. వెదురు మరియు అరటి నార ఆధారిత ఉత్పత్తులు పర్యావరణహితంగా ఉండటంతో పాటు గ్రామీణ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పిస్తాయని తెలియజేశారు. ఈ సందరరేగా మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ ఇలాంటి వినూత్న




సాంకేతికతలను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందని పేర్కొంటూ, రైతులు మరియు యువత ముందుకు వచ్చి అవకాశాలు అందిపుచ్చుకోవాలని సూచించారు. కార్యక్రమం లో ప్రధాన శాస్త్రవేత్తలు డా. సి.పి. వెంగయ్య, డా.ఎన్. బి కె చలపతి రావు, డా. ఎన్. ఇమ్మాన్యుయల్ మరియు కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇంధన పొదుపు పై అవగాహన సదస్సు.



**ఏలేశ్వరం, పెన్ పవర్, డిసెంబర్ 19:** స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు ఇంధన పొదుపు పై అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించారు. డిసెంబర్ 14 నుండి 20వ తేదీ వరకు జరిగే ఇంధన పొదుపు వారోత్సవాల్లో భాగంగా ఏలేశ్వరం విద్యుత్ శాఖ అధికారులు స్థానిక జిల్లా పరిషత్ బాలిక ఉన్నత పాఠశాలలో విద్యుత్ పొదుపు పై విద్యార్థులు అవగాహన కల్పించారు. విద్యుత్ పొదుపు పై వ్యాసరచన,డ్రాయింగ్ పోటీలను నిర్వహించి , విజేతలకు బహుమతులను విద్యుత్ శాఖ అధికారులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం మండలం విద్యుత్ శాఖ ఎఈ జి.సూర్యనారాయణ,జేఈ. శివకోటి లోవరాజు, సిబ్బంది,పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

* కూటమి నాయకుల విజ్ఞప్తి



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:** ఈనెల 21న రంపచోడవరం వైటీసీలో ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు టిడిపి మండల కమిటీ అధ్యక్షుడు పల్లాల వెంకటరెడ్డి మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ జనసేన కే సిద్దు టి ఎన్ ఎస్ ఎఫ్ కం నియోజవర్గ అధ్యక్షుడు ముచికర్ల శివ ప్రసాద్ కోరారు. గిరిజన ప్రాంత ప్రజల కోసం ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో జీఎస్ఎల్ అండ్ జి ఎస్ ఆర్ హాస్పిటల్ సహకారంతో వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని ఈ వైద్య శిబిరానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సతీమణి ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరి ముఖ్య అతిథిగా హాజరవుతున్నారని వారు తెలిపారు. ఈ వైద్య శిబిరంలో అన్ని రకాల వ్యాధుల నిమిత్తం రక్త పరీక్షలు కంటి పరీక్షలు అవసరమైన వారికి శాస్త్ర చికిత్సలను ఉచితంగా అందించడం జరుగుతుందని వివరించారు. ఈ వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో మండలంలోని 17 పంచాయతీల్లో మైక్ ల ద్వారా ఆటోల లో ప్రచారం నిర్వహించారు మండలంలోని వైద్య సేవలు అవసరమైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కూటమి నాయకులు విజ్ఞప్తి చేశారు. వైద్య శిబిరానికి హాజరయ్యే రోగులకు సహాయకులకు భోజన వసతి ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.న్నారు.

## ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే లో ఎనిమిది అర్జీలు స్వీకరణ



**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:** ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే సందరరేగా ప్రభుత్వ ఉద్యోగుల నుంచి ఎనిమిది అర్జీలు స్వీకరించడం జరిగిందని జిల్లా రెవెన్యూ అధికారి టి. సీతారామ మూర్తి తెలిపారు.శుక్రవారం కలెక్టరేట్ లో ఎంప్లాయిస్ గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందరరేగా జిల్లా రెవెన్యూ అధికారి టి సీతారామ మూర్తి మాట్లాడుతూ, గతంలో నిర్వహించిన ఉద్యోగుల గ్రీవెన్స్ డే సందరరేగా స్వీకరించిన అర్జీల పరిష్కారానికి సంబంధించి చేపట్టిన చర్యలు, పరిష్కార స్థితిగతులను తెలిపారు.
ప్రతి నెల మూడవ శుక్రవారం కలెక్టరేట్‌లోని పీ.జి.ఆర్.ఎస్ సమావేశ మందిరంలో ప్రభుత్వ ఉద్యోగుల గ్రీవెన్స్ డే కార్యక్రమంలో ఉద్యోగులు తమ సమస్యలు, వినతులను అధికారుల ద ృష్టికి తీసుకునీ రావాలని జిల్లా రెవెన్యూ అధికారి పేర్కొన్నారు. స్వీకరించిన అర్జీలను నిబంధనల ప్రకారం పరిశీలించి, సంబంధిత శాఖల సమన్వయంతో వేగంగా పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.
ప్రభుత్వ ఉద్యోగుల సమస్యలను ఉద్యోగులు నేరుగా తమ సమస్యలను వెల్లడించే వేదికగా ఈ కార్యక్రమం ఉపయోగపడుతుందని, పరిష్కార దిశగా అధికారులు బాధ్యతతో వ్యవహరిస్తరన్నారు.
ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి ఎం.డి. అలీ, జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా ఖజానా అధికారి ఎన్.వి. సత్యనారాయణ, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి కె.ఎన్. జ్యోతి, డివిజనల్ పీఆర్వో ఎం. లక్ష్మణా చార్యులు, కోఆర్డినేషన్ సూపరింటెండెంట్ కుమార్, సి.ఎస్.డి టి. సురేష్ తో పాటు పలువురు ఉద్యోగులు పాల్గొన్నారు.

## రి-సర్వే 13 నోటిఫికేషన్ జారీ -తల్లాపురంలో గ్రామసభ

**పెన్ పవర్ ఉంగుటూరు, నవంబర్ 19:** ఉంగుటూరు మండలం తల్లాపురం గ్రామంలో ఈరోజు రి - సర్వే 13 నోటిఫికేషన్ జారీ కావడంతో గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ పరిధిలోని మొత్తం =.ా.చీశీ .122లకు గాను ాూష .625.15 సెంట్ల భూమికి రి - సర్వే చేపట్టినట్లు అధికారులు తెలిపారు.
రి - సర్వే ప్రక్రియలో భాగంగా 421 ఎల్పీఎంలకు గాను 622.80 సెంట్ల భూమిని నిర్ధారించినట్లు వెల్లడించారు. ఇందుకు సంబంధించి తయారు చేసిన డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్‌ను గ్రామస్తుల పరిశీలనకు ఉంచామని తెలిపారు.
డ్రాఫ్ట్ ల్యాండ్ రిజిస్టర్‌పై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే, నోటిఫికేషన్ తేదీ నుంచి ఐదు రోజులలోపు సంబంధిత వీఆర్‌ఓకు దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు. గ్రామస్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందిస్తాం :ఎమ్మెల్యే బొలిశెట్టి.



**తాడేపల్లిగూడెం,పెన్ పవర్, డిసెంబర్ 19.**
ప్రతి ఇంటికి సురక్షితమైన తాగునీటిని అందించడమే లక్ష్యంగా జలజీవన్ మిషన్ పథకం రూపొందించారని,ఈ పథకం ద్వారా కె. పెంటపాడు లో రక్షిత మంచినీటి పథకాన్ని పూర్తి చేస్తామని శాసనసభ్యులు,రాష్ట్ర ప్రభుత్వ విప్ బోలిసెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం నియోజకవర్గం, పెంటపాడు మండలం కే. పెంటపాడు గ్రామంలో గ్రామీణ నీటి సరఫరా, పారిశుద్ధ్య శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన సి సి డ్రె యిన్ లను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జలజీవన్ మిషన్ నియమావళి ప్రకారం గడువు పూర్తయినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి మరో రెండేళ్లు గడువు పెంచారని అన్నారు.ఈ పనులు సకాలంలో పూర్తయ్యే విధంగా స్థానికులు శ్రద్ధ వహించాలని ఆయన కోరారు.

## ప్రతిష్టాత్మక రాష్ట్ర స్థాయి ఏ బి సి డి అవార్డ్ సాధించిన జిల్లా పోలీసులు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ డిసెంబర్,19**
రాష్ట్ర వ్యాప్తంగా కీలక కేసుల దర్యాప్తుల్లో అత్యుత్తమ ప్రతిభ కనపరచడాన్ని గుర్తించి ప్రతిష్టాత్మకంగా ప్రతీ మూన్నెళ్లకు ఒకసారి ప్రకటించే "అవార్డ్ ఫర్ బెస్ట్ ఇన్ క్రైమ్ డిటెక్షన్ (ఏ బి సి డి) అవార్డ్ ఏప్రిల్ - జూన్ క్వార్టర్ కు గాను కొవ్వూరు టౌన్ పోలీస్ స్టేషన్ కు దక్కింది. ఈ స్టేషన్లో నమోదైన హత్య కేసును చేదించినందుకు తూర్పుగోదావరి జిల్లా ఎంపిక అవ్వగా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిజిపి హరీష్ కుమార్ గుప్తా మంగళగిరిలోని ప్రధాన పోలీస్ కార్యాలయం శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ సమక్షంలో కేసును చేదించిన అధికారులకు, సిబ్బందికి అందజేయడం జరిగింది. ఈ సందరరేగా జిల్లా ఎస్పీ నరసింహ కిషోర్ మాట్లాడుతూ, తూర్పుగోదావరి జిల్లాకు ఈ ప్రతిష్టాత్మక అవార్డ్ దక్కేందుకు కేసును చేదించడంలో క ృషి చేసిన అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ అభినందించారు. ఈ అవార్డును సూర్తే గా తీసుకొని, జిల్లా వ్యాప్తంగా నమోదైన కేసులను సమర్థవంతంగా చేదించేందుకు మరింత క ృషి చేయాలని, జిల్లాకు పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పిసా చట్టం పై శిక్షణ మరియు అవగాహన



**వై రామవరం, పెన్ పవర్,డిసెంబర్ 19 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు పిసా చట్టంపై శిక్షణ, అవగాహన కార్యక్రమం శుక్రవారం నిర్వహించడం జరిగిందని ఎంపీడీవో కే.బాపన్న దొర తెలిపారు.
శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో పిసా చట్టంపై ప్రజా ప్రతినిధులకు అవగాహన కార్యక్రమం నిర్వహించమని తెలిపారు. మండలంలో లోయర్ పార్ట్ లోని అందరు సభ్యులు హాజరై పిసా చట్టం దాని నిర్వహణపై తెలుసుకున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయాల సిబ్బంది, ఎంపీడీవో ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు అని తెలిపారు.

## ఎం ఎస్ ఎం ఈలకు ప్రభుత్వ సహకారం వినియోగించుకోవాలి...




**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 19:** ఎం ఎస్ ఎం ఈ సూక్ష్మ,చిన్న , మధ్య తరహా పరిశ్రమలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సహకారం ఏ జెడ్ కంపెనీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సంతోష్ కుమార్. చిన్న తరహా పరిశ్రమలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల తోడ్పాటును అందిస్తున్న పి ఎమ్ ఎఫ్ ఎమ్ ఈ ,పి ఎం ఈ జి పి లబ్ధిదారులు సద్వినియోగం పర్చుకోవాలని ఏ జెడ్ కంపెనీ ప్రాజెక్టు కోఆర్డినేటర్ సంతోష్ కుమార్ తెలిపారు . మండల సమాఖ్య - వెలుగు ఆఫీస్ లో ఏ జెడ్ క్వాలిటీ డెవలప్మెంట్ కంపెనీ సీఈవో కాళ్ళ జగపతి , జిల్లా ఇండస్ట్రియల్ జి ఎం ఎం ,అరుణ ఆదేశాల మేరకు జీరో ఎఫెక్ట్ జీరో సర్టిఫికెట్ కోసం లబ్ధిదారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. సంతోస్ కుమార్ మాట్లాడుతూ కొబ్బరి ఆధారిత కోయిర్ పరిశ్రమ, పేపర్ ప్లేట్, జ్యూట్ బ్యాగ్స్ తయారు పరిశ్రమ, గార్మెంట్స్ ఇలా చిన్న తరహా పరిశ్రమలకు సబ్సిడీ రుణ సదుపాయం అందించడం లో సహకరిస్తాం మండలం లో లబ్ధిదారులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏ పి ఎం రాజు, ఐ ఎఫ్ సి యాంకర్ పర్సన్ శైలేంద్ర, ఫిషర్మెన్ అకౌంటెంట్ సంధ్య, వివో ఏ లు లబ్ధిదారులు హాజరయ్యారు...

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు.

**ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, ఖ . నరసింహమూర్తి.**
**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 19.**
ది.20.12.2025 శని వారం నాడు 33/11 కేవి విద్యుత్ సబ్ స్టేషన్ హౌసింగ్ బోర్డ్ పరిదిలో ఉన్న రైల్వే ఫీడర్ మరియు సి డబ్ల్యూ సి ఫీడర్ కు సంబంధించి మెయిన్ రోడ్, గొల్లగూడెం సెంటర్, భూపాల్ నగర్, కమల హాస్పిటల్ రోడ్ ఆకాశం హాస్పిటల్ ఏరియా రైల్వే స్టేషన్ రోడ్డు, టెలిఫోన్ ఎక్స్చేంజ్ ఏరియా, లూథరన్ చర్చ్ ఏరియా, నల్లజర్ల రోడ్,మిర్చి దాబా ఏరియా చైతన్య స్కూల్ ఏరియా,డి మార్ట్ ఏరియాకు, లైన్ ల మరమ్మత్తుల నిమిత్తం ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.
పట్టణ వినియోగదారులు సహకరించాల్సింధిగా.,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖ . నరసింహమూర్తి ఒక ప్రకటన తెలిపారు.

## గూగుల్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ టెక్ క్యాంపు

**కాట్రేనికోన పెన్ పవర్ డిసెంబర్ 19:** శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ అఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మరియు ఎడ్యుస్కిల్ల్స్ అధ్వర్యంలో మూడు రోజుల పాటు గూగుల్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ టెక్ క్యాంపు.
శ్రీనివాస స్వయం ప్రతిపత్తి ఇంజనీరింగ్ కళాశాలలో డిపార్ట్మెంట్ అఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మరియు ఎడ్యుస్కిల్ల్స్ సంయుక్తంగా మూడు రోజుల పాటు గూగుల్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ టెక్ క్యాంపు ప్రోగ్రాం ప్రారంభించింది.
కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె, సురేష్ బాబు సభాధ్యక్షతణ జరిగిన కార్యక్రమములో ముఖ్య అతిధిగా ఎడ్యుస్కిల్ల్స్ అకాడమీ అసోసియేట్ మేనేజర్ అజిత్ వర్మ విచ్చేసారు.
ఈ సందరరేగా అయన ప్రసంగిస్తు విద్యార్థులుని వివిధ రంగములలో ఉత్తమంగా తీర్చిదిద్దుటకు డిపార్ట్మెంట్ అఫ్ కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ మరియు ఎడ్యుస్కిల్ల్స్ అకాడమీ అధ్వర్యంలో మూడు రోజుల పాటు గూగుల్ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అండ్ మెషిన్ లెర్నింగ్ శిక్షణా ఉచితం గా ఇవ్వనున్నా అని తెలిపారు.




ఈ కార్యక్రమములో కళాశాల రీసెర్చ్ డీన్ డాక్టర్ వై వెంకట్, ఐ క్యు ఎ సి డీన్ డాక్టర్ బి రత్న రాజు, డీన్ స్టూడెంట్స్ అఫైర్స్ డాక్టర్ బి అరుణ్ కుమార్, సి ఎస్ సి విభాగాధిపతి డాక్టర్ వి సాయిప్రియ, ప్రోగ్రాం కోఆర్డినేటర్స్ ఎం ఆర్ కె రాజు, పి,చైతన్య మరియు వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.
ఈ కార్యక్రమాన్ని కళాశాల సెక్రటరీ మరియు కరస్పాండెంట్ డి వి ఎన్ ఎస్ వర్మ అభినందించారు, ఈ కార్యక్రమం విద్యార్థులకు ఉపాధికల్పనకు ఉపయోగపడుతుంది అని అన్నారు...

## ఉద్యాన విశ్వవిద్యాలయంనకు జాతీయ స్థాయి పురస్కారం



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 19.** ఉద్యాన విశ్వవిద్యాలయంనకు జాతీయ స్థాయి పురస్కారం
దేశభక్తిని ప్రేరేపించే లక్ష్యంతో న్యూ ఢిల్లీ లోని "వెటరన్స్ ఇండియా" అనే సంస్థను మాజీ సైనికోద్యుగులు, రిటైర్డ్ ఉన్నతాదికారులు కలసి 2015 సం.లో ఏర్పాటు చేసారు. ప్రస్తుతం ఈ సంస్థలో దాదాపు 38 లక్షల మంది సభ్యులుగా ఉన్నారు. వెటరన్స్ ఇండియా సంస్థ నేషనల్ బోర్డ్ ఆఫ్ అక్రెడిటేషన్ సహకారంతో ఈ సంస్థ ప్రపంచవ్యాప్తంగా భారతదేశ ఔనత్యం ప్రచారం చేస్తూ, దేశంలోని వివిధ విశ్వవిద్యాలయాలకు చెందిన విద్యార్థులను భాగస్వామ్యం చేస్తూ , వారిలో దేశభక్తి, జాతీయతను పెంపొందించే లక్ష్యంతో పనిచేస్తోంది. ఈ కార్యక్రమమంతా "నేషన్ ఫస్ట్, ఆల్వేస్ ఫస్ట్" అనే ఆలోచనతో కొనసాగుతోంది.
'ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్%--%2025'లో భాగంగా, ఈ నెల 16 వ తేది, విజయ్ దివస్ సందరరేగా న్యూఢిల్లీ లోని ఎన్.డి.ఎం.సీ కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో డా. వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీకి "ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ విశ్వవిద్యాలయం" అవార్డు లభించింది. ఈ అవార్డును వెటరన్స్ ఇండియా సంస్థ, కేంద్ర రక్షణ శాఖ సహాయ మంత్రి శ్రీ సంజయ్ సేథ్ చేతుల మీదుగా ప్రదానం చేసింది. డా. వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీ తరఫున ప్రణాళిక, పర్యవేక్షణ మరియు మూల్యాంకన విభాగం డైరెక్టర్ డా. ఎస్. శ్రీ విజయ పద్మ ఈ కార్యక్రమానికి హాజరై అవార్డును స్వీకరించారు.
సమాజ సేవ, గ్రామీణాభివ ృద్ధి, మహిళా సాధికారత మరియు ఆహార భద్రత, యువ నాయకత్వం మరియు రైతుల అభ్యున్నతి వంటి అంశాల్లో విశ్వవిద్యాలయం చేసిన సేవలకు గాను డా. వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీకి 'ప్రైడ్ ఆఫ్ నేషన్ అవార్డ్స్%--%2025' ప్రదానం చేయబడింది.
వెటరన్స్ ఇండియా సంస్థ ఆధ్వర్యంలో విశ్వవిద్యాలయానికి చెందిన విద్యార్థులు, బోధనా మరియు బోధనేతర సిబ్బంది వాలంటీర్ ప్యాట్రియాటిక్ రిజర్వ్ ఫోర్స్ గా నమోదు చేసుకుని, యుద్ధం, ప్రక ృతి విపత్తులు మరియు జాతీయ అత్యవసర పరిస్థితుల సమయంలో దేశ సేవకు సిద్ధంగా ఉండేలా పనిచేస్తున్నారు.
ఈ రోజు వెంకట రామన్న గూడెం, డా.వై.యస్.ఆర్ ఉద్యాన విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి డా కె. ధనుంజయరావు , సంబదిత అధికారులను , రిజిస్ట్రార్ డా.బి. శ్రీనివాసులును అభినందించారు .

## పీసా కమిటీల ద్వారా గ్రామాల అభివృద్ధి



**గంగవరం, పెన్ పవర్, డిసెంబర్ 19:**పీసా గ్రామ కమిటీలు అధికారులు సమన్వయంతో పనిచేస్తూ గ్రామాల అభివ ృద్ధికి క ృషి చేయాలని ఎంపీపీ పల్లాల క ృషా?రెడ్డి, జడ్పిటిసి బేబీ రత్నం పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మణరావు ఆధ్వర్యంలో పీసా కమిటీ లు సచివాలయం సిబ్బంది లైన్ అధికారుల కు ప్రజా ప్రతినిధులకు శిక్షణ శిబిరం నిర్వహించారు. ఈ సందరరేగా గ్రామాల అభివ ృద్ధికి తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేశారు. పిసా చట్టం నిర్వహణ పై అవగాహన కల్పించారు. అలాగే బాల్య వివాహ ముక్తి భారత్ కార్యక్రమం కింద ప్రజాప్రతినిధులు అధికారులతో బాల్య వివాహాల నిర్మూలన ప్రతిజ్ఞను సిడిపిఓ సుచరిత ఆదిలక్ష్మి చేయించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రామ తులసి, గంగాదేవి ,పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

## 104 ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని.

* వైద్యాధికారి హేమాంజలికి వినతి.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 19**:104 ఉద్యోగుల న్యాయమైన కోర్కెలు తక్షణమే పరిష్కరించాలని104 డ్రైవర్ పలివెల చిట్టిబాబు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిణి హేమాంజలికి పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అరబిందో సంస్థ చెల్లించిన చివరి నెల వేతనాలను ప్రతి ఉద్యోగికి కొనసాగించాలని, ఇప్పటివరకు తగ్గించిన వేతనాలను బకాయిలతో సహా చెల్లించాలని, ఉద్యోగులపై భవ్య యాజమాన్యం వేధింపులు, సోకాజ్ నోటీసులు, సస్పెండ్ చర్యలు నిలుపుదల చేయాలని, రద్దు చేసిన 15 క్యాజువల్ తక్షణమే పునరుద్ధరించాలని, ఐదేళ్ల కాల పరిమితి పూర్తి చేసుకున్న 104 వాహన డ్రైవర్లకు నూతన స్లాబ్ ప్రకారం వేతనాలు చెల్లించాలని, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విడుదల చేసిన జీవో నెంబర్ 7 ప్రకారం డేటా ఎంట్రీ ఆపరేటర్లకు 18500 వేతనం చెల్లించాలని, 104 ఉద్యోగులకు 10 లక్షల బీమా సౌకర్యం కల్పించాలని, 104 వాహనాల నిర్వహణ ప్రభుత్వమే చేపట్టాలని, ఒకే డ్రైవర్ తో రెండు 104 వాహనాలు నడిపించే పద్ధతి నిరోధించి అవసరమైన సిబ్బందిని నియమించాలని, ప్రభుత్వం ఒప్పందం మేరకు ప్రజల సౌకర్యార్థం అన్ని రకాల మందులు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఫిజికల్ రికార్డుల పేరుతో 104 ఉద్యోగులపై పెడుతున్న పని భారాన్ని తగ్గించాలని, వాహనాలకు ప్రతినెలా సర్వీస్ నిర్వహించి పూర్తి కండిషన్లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, తగ్గించిన పిఎఫ్ వాటాను పునరుద్ధరించాలని, తక్షణమే ప్లేస్లిప్స్ నియామక పత్రాలు అందించాలని పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు.

## కోనసీమ జిల్లా టీడీపీ అధ్యక్షుడు గుత్తుల సాయిని కలిసిన కాజులూరు టీడీపీ నాయకులు



**కాజులూరు, పెన్ పవర్,డిసెంబర్ 19:**అంబేద్కర్ కోనసీమ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా నియమితులైన గుత్తుల సాయి ని కాజులూరు మండల టీడీపీ అధ్యక్షుడు చవ్వాకుల నారాయణమూర్తి (డాక్టర్ బాబు) ఆధ్వర్యంలో మండల నాయకులు గాడిలంకలోని ఆయన నివాసానికి వెళ్లి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా గుత్తుల సాయికి పుష్పగుచ్ఛం అందించి, దుస్సాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో కాజులూరు మండల వైస్ ప్రెసిడెంట్ మేడిశెట్టి వీర వెంకట సత్యనారాయణ, గొల్లపాలెం సొసైటీ చైర్మన్ అంగర కృష్ణ ఆధ్వర్యంలో పితాని సతీష్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ వల్లు అర్జున్ రావు, రెడ్డి శేషారావు, మాజీ మండల ప్రెసిడెంట్ కురుపూడి గోవిందరాజు, మండల తెలుగు యువత అధ్యక్షుడు అత్తిలి వెంకటరమణ, ఆత్మ కమిటీ డైరెక్టర్ శ్రీరామచంద్రమూర్తి, తెలుగు రైతు అధ్యక్షుడు సాలాది నానాజీ, నీటి సంఘం వైస్ ప్రెసిడెంట్ మేడిశెట్టి వెంకటరమణ, గ్రామ కమిటీ అధ్యక్షుడు నక్క శ్రీను, వనుం బాలకృష్ణ, పెన్నాడ నాగబాబు, బీసీ సెల్ అధ్యక్షులు చీకట్ల సూరిబాబు, కోకా హరిబాబు, నల్లం నాగేశ్వరరావు, కొప్పాక రాంబాబు, మాధవరపు శ్రీరామచంద్రమూర్తి తదితర టీడీపీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# నేషనల్ హెరాల్డ్ కేసు కొట్టివేత జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 19**
సుమారు 150 సంవత్సరాల నేషనల్ హెరాల్డ్ ఇంగ్లీషు దినపత్రిక యాజమాన్యంలో ఒకరైన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతలు సోనియా గాంధీ, రాహుల్ గాంధీ తదితరులపై బిజెపి ప్రేరేపిత ఈ డి పెట్టిన కేసును సుప్రీంకోర్టు కొట్టి వేయడం జరిగిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు టి కే విశ్వేశ్వర రెడ్డి అన్నారు. బిజెపి కుట్రపూరీత వైఖరీ ని నిరసిస్తూ శుక్రవారం స్థానిక ఆదాయపన్ను శాఖ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందరరేగా టికె మాట్లాడుతూ, దేశ స్వతంత్రం పూర్వం నుంచి స్వతంత్రం కోసం పత్రిక వారం ఈ పత్రిక అక్షరాల రూపంలో పోరాడిన వైనం, కాంగ్రెస్ పార్టీ అగ్ర నేతల మూలపురుషులు నెహ్రూ ,గాంధీల త్యాగం మర్చిపోలేనిదన్నారు. బిజెపి దేశంలో కుల, మత ,వర్గ రాజకీయాలను పూరి గోల్పుతోందని విమర్శించారు. దేశంలో కాంగ్రెస్ పార్టీ నానాటికీ బలోపేతం అవుతున్న క్రమంలో పార్టీని కేడర్ ను నాశనం చేయాలని అగ్ర నేతలపై ఈ డి, సి బి ఐ ,ఈసీ లను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తోందని విమర్శించారు. నగర అధ్యక్షుడు బాలేపల్లి మురళీధర్ మాట్లాడుతూ, దేశ సాయంత్రానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, నెహ్రూ గాంధీ కుటుంబాలు దేశం కోసం ప్రాణాలు త్యాగం చేశాయని , ఆ పత్రిక చేసిన సేవలు నాటికి బిజెపి పార్టీ ఏర్పడలేదన్నారు. ప్రధాని మోడీ దేశ చరిత్రను వక్రీకరించాలని సమాజంలో భారతదేశంలో ప్రజల మధ్య వివాదాలు స ృష్టించాలని కుట్రలు చేస్తున్నారని దేశ ప్రజలు తిప్పుకొట్టాలన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రమే ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడగలదన్నారు. రూరల్ నియోజకవర్గం కోఆర్డినేటర్ జెటి రామారావు మాట్లాడుతూ, బిజెపి పార్టీ గత 11 నెలలుగా మోడీ ఆధ్వర్యంలో దేశ ప్రజలను రకరకాలుగా వంచిస్తుందని, చరిత్రను వక్రీకరిస్తుందని ఇటీవల మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న ఉపాధి హామీ పథకాన్ని రద్దు చేయడం ఉదాహరణ అని అన్నారు. గాంధీ, నెహ్రూ చేసిన ఇలాంటి ఎన్నో పథకాలను నాశనం చేశారని విమర్శించారు. దేశంలో సుప్రీంకోర్టు, న్యాయ వ్యవస్థ స్వతంత్రం గా ఉండబట్టి మనగ లుగుతుందని అన్నారు. ఈ సందరరేగా బిజెపి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బెజవాడ రంగారావు, పట్నాల శ్రీనివాసు, మేడవరపు భద్రం దొర, సత్యనారాయణ రాజు, ఎస్ లీలావతి, కిషోర్ కుమార్ జైను, చెంత వెంకటేశ్వరరావు నల్ల వీర్రాజు తదితరులు పాల్గొన్నారు.

# మరిడమ్మ సన్నిధిలో వైభవంగా స్వర్ణ పుష్పార్చన



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 19 :** పెద్దాపురం పట్టణంలో కొలువైన మరిడమ్మ దేవస్థానంలో శుక్రవారం అమ్మవారికి స్వర్ణ, రజత పుష్పాలతో ప్రత్యేక పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. వేకువజామున నిత్య కైంకార్యాలు నిర్వహించిన అనంతరం ఉత్సవమూర్తులను మేళతాళాలు, మంగళ వాయిద్యాల నడుమ గర్భగుడి నుంచి ఆస్థాన మండపానికి తీసుకొచ్చారు. మండపంలోని ప్రత్యేక వేదికపై అమ్మవారిని అధిష్టింపచేసి వేదపండితుల పవిత్ర మంత్రోచ్ఛారణల నడుమ ప్రత్యేక పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం అమ్మవారి ప్రసాదాన్ని భక్తులకు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం అసిస్టెంట్ కమీషనర్ కె. విజయలక్ష్మి, దేవస్థానం సిబ్బంది రమణ, వేద పండితులు నాగదేవర వెంకటశాస్త్రి, ఇంద్రగంటి ప్రసాద్ శర్మ, అధిక సంఖ్యలో భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో యూరియా

జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్



**పెద్దాపురం, పెన్ పవర్, డిసెంబర్ 19 :** పంటల సాగుకు సరిపడా యూరియా నిల్వలు అందుబాటులో ఉన్నాయని, రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా జాయింట్ కలెక్టర్ అపూర్వ భరత్ స్పష్టం చేశారు. మండల పరిధిలోని వాలుతిమ్మాపురం రైతు సేవా కేంద్రంలో గల యూరియా నిల్వలను జాయింట్ కలక్టర్ శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేసి అక్కడ అందుబాటులో ఉన్న యూరియా నిల్వలను పరిశీలించారు. యూరియా కొనుగోలు కోసం వచ్చిన రైతులతో మాట్లాడిన జేసీ యూరియా పంపిణీపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సిహెచ్ వెంకటలక్ష్మి, రెవెన్యూ, సచివాలయ, వ్యవసాయ శాఖల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## యువకుడి వైద్య ఖర్చులకు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం



**కోరుకొండ, పెన్ పవర్,డిశంబర్ 19:** అనారోగ్యంతో బాధపడుతున్న, ఓ యువకుడి వైద్య ఖర్చులకు విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు లక్ష రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కోరుకొండ మండలం నర్సాపురం గ్రామానికి చెందిన పెద్దపాటి శివ నాగేశ్వరావు అనే యువకుడికి లివర్ పాడైపోయింది, నోటి నుంచి రక్తం కారుతూ, తీవ్రమైన అనారోగ్యంతో బాధపడుతున్నాడు. కుటుంబ సభ్యులు వైద్య ఖర్చులకు కోసం ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు రాయపాటి సత్యనారాయణ, యువత కంబాల శ్రీనివాసరావు దృష్టికి తీసుకురాగా, స్పందించిన ఆయన ఇటీవలే నర్సాపురం గ్రామంలో యువకుడి ఇంటికి వెళ్లి అతనిని, కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పారు. తక్షణమే సహాయం కింద పదివేలు రూపాయలు ఆర్థిక సహాయం చేసి, మెరుగైన వైద్య సేవల కోసం లక్ష రూపాయలు సహాయాన్ని ప్రకటించారు. ఆ లక్ష రూపాయలు ఆర్థిక సహాయం చెక్ ను శుక్రవారం కణుపూరు గ్రామంలో జరిగిన ఓ కార్యక్రమంలో యువకుడు తండ్రి మల్లికార్జున రావుకి అందజేశారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు..

## క్రిస్మస్, సంక్రాంతి కానుకగా మహిళలకు కంబాల పట్టు చీరలు పంపిణీ..

**500 మంది మహిళలకు చీరలు పంపిణీ..**



**కోరుకొండ, పెన్ పవర్, డిశంబర్ 19:** క్రిస్మస్, సంక్రాతి సందర్భంగా దళిత క్రైస్తవ, హిందూ, ముస్లిం మహిళలకు విశ్వహిందూ ధర్మపరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు శుక్రవారం కోరుకొండ మండలం కణుపూర్, రాజవరం గ్రామంలో పట్టుచీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారు .తొలిత కణుపూర్ గ్రామంలోని అంబేద్కర్ కాలనీ ప్రజలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. కాలనీలో అంబేద్కర్ విగ్రహానికి కంబాల శ్రీనివాసరావు, నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబేద్కర్ కాలనీలో 88 మంది దళిత క్రైస్తవ, మహిళలకు పంపిణీ చేసారు. అనంతరం మాదిగ పేటలోని బాబు జగ్జీవన్ రావ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళుర్పించారు. అక్కడ 62 మందికి మహిళలకు పట్టు చీరలు పంపిణీ చేసారు. అనంతరం రాజవరం గ్రామాన్ని సందర్శించారు. అక్కడి మహిళలు అడుగడుగునా పూలు జల్లుతూ ఘన స్వాగతం పలికి పూల మాలలతో సత్కరించారు. ఆంజనేయ స్వామి సెంటర్ లో జరిగిన కార్యక్రమంలో 350 మంది మహిళలకు ఉచితంగా పట్టు చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కంబాల శ్రీనివాసరావు మాట్లాడుతూ మనమందరం భారతీయులు అనే భావనతో కుల మతాలకతీతంగా అందరం కలిసి జీవించాలన్నారు. తనకు అందరూ సమానమేనని, కుల మతాలకతీతంగా సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో రామసేన సభ్యులు, బీజేపీ నాయకులు వరసాల ప్రసాద్, దాసరి ధర్మరాజు, బత్తుల నానాజీ, పెద్దాడ వెంకన్న దొర, కంబాల యువసేన అధ్యక్షులు ఉంగరాల మణిరత్నం, కరిబండి వెంకటేశ్వరరావు, నాగ రమేష్, వీరాంజలి, రాయపాటి సత్యనారాయణ, కర్రి మణికంఠ, దోసపాటి సుబ్బారావు, మండే గౌతమ్, ఆనం చెల్లరావు, వీరబాబు, నాగేశ్వరావు, చిర్ల శ్రీనివాసరావు, వెంకట్రావు, సూరిబాబు, వెంకటరమణ, శ్రీనివాసరావు, పట్టాభి, నిర్మల కుమార్,రామచంద్ర రావు, బిస్మడు గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు..

## అంతర్జాతీయ కళాకారుడు కింతాడ మృతి.

-చిల్లంగిలో విషాదచాయాలు.



**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 19:** అంతర్జాతీయ కళాకారుడు బ్రహ్మశ్రీ కింతాడ సన్యాసిరావు శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందారు. ఆయన లేకపోవడం గ్రామానికి పెద్ద లోటు.కింతాడ మృతితో కిర్లంపూడి మండలం చిల్లంగి గ్రామంలో విషాదఛాయాలు అలుముకున్నాయి.చిల్లంగి గ్రామాన్ని గతం 30 సంవత్సరాల క్రితం అమెరికా తానా సభలకు వెళ్లి తప్పెడ గుళ్ల నాటకం ద్వారా తెలుగువారి కీర్తిని తెలియపరచిన ఘనత ఆయనకే దక్కుతుంది. అలాగే ఆయన గొప్ప రచయిత, కళాకారుడు,నాటక దర్శకుడు, ఆయన ఎన్నెన్నో భజన కీర్తనలు రచించారు. ఆయన వ్రాసిన పాటలు రాష్ట్రమంతటా దైవ సన్నిధిలో ఆయన పాటలు పాడుతూనే ఉంటారు.అనేకమంది బుర్రకథ కళాకారుల్ని తీర్చి దిద్ది అనేకమంది కి జీవన మార్గం ఏర్పరిచారు.రమారమి 40 సంవత్సరాల క్రితమే ఆయన దర్శకత్వంలో అనేక నాటకాలు వేయించిన సందర్భాలు ఉన్నాయి.ఆయన కూడా నటించిన సందర్భాలు ఉన్నాయి అలాగే శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణ విషయంలో ఆయన గొప్ప పాత్ర పోషించారు. సుబ్రహ్మణ్యం స్వామి గుడి కూడా స్వసిద్ధంగా ఆయన ఒక్కడే ఆయనకున్న మంచితనముతో మాట నేర్పుతో ఎక్కడెక్కడో డొనేషన్ చేసి ఆలయం నిర్మించిన మహానుభావుడు కవి శ్రీ కింతాడ సన్యాసిరావు ఆయన మృతితో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# కోరుకొండ పి.ఎం.పి మండల అధ్యక్షుడు వినోద్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బత్తుల..

**కోరుకొండ, పెన్ పవర్, డిసెంబర్ 19:** ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నివాసంలో కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ ప్రొవైడర్స్ అసోసియేషన్( పి ఎం పి అసోసియేషన్) కోరుకొండ మండల అధ్యక్షులు కుంచే వినోద్ జన్మదిన సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ నివాసంలో ఆయన జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ స్వీట్స్ తినిపించి కేక్ కటింగ్ నిర్వహించారు అనంతరం సాల్వతో చిరు సత్కారం చేసి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకుడు అడపా శ్రీనివాస్, బోయిడి వెంకన్న, యర్రం శెట్టి పోలరావు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.



# కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలి

**మాన్‌డేస్ విధానం రద్దు చేయాలి**

**ఐటీడీఏ కార్యాలయం ఎదుట ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల ఆందోళన**



**చింతూరు, పన్ పవర్ డిసెంబర్ 19:** ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు యూనియన్ (సీఐటీయూ అనుబంధం) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు విలీన నాలుగు మండలాలకు చెందిన ఫీల్డ్ అసిస్టెంట్లు చింతూరు ఐటీడీఏ కార్యాలయం ఎదుట శుక్రవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రంపచోడవరం సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లపు వెంకట్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో గత 19 సంవత్సరాలుగా ఫీల్డ్ అసిస్టెంట్లు నిరంతర సేవలు అందిస్తూ గ్రామపంచాయతీ స్థాయిలో సుస్థిర వనరుల సృష్టి, గ్రామాల అభివృద్ధికి కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. ఉపాధి హామీ పథకంలో దేశవ్యాప్తంగా ఆంధ్రప్రదేశ్ ప్రథమ స్థానంలో నిలవడంలో ఫీల్డ్ అసిస్టెంట్ల కృషి అపారమని పేర్కొన్నారు. కానీ నెలకు కేవలం రూ.5,745 మాత్రమే వేతనంగా ఇవ్వడం వల్ల కుటుంబాలు జీవించలేని పరిస్థితి ఏర్పడిందని, కనీస వేతనంగా నెలకు రూ.26,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మారితే సమస్యలు పరిష్కారమవుతాయని ఆశించిన ఫీల్డ్ అసిస్టెంట్లకు నిరాశే మిగిలిందని, గత ఏడాది కాలంలో అక్రమ తొలగింపులు పెద్ద ఎత్తున జరిగాయని ఆరోపించారు. రాజకీయ ఒత్తిళ్లతో బలవంతపు రాజీనామాలు చేయిస్తున్నారని, ఈ కారణంగా ఫీల్డ్ అసిస్టెంట్లు ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అందువల్ల ఫీల్డ్ అసిస్టెంట్లకు ఉద్యోగ భద్రత కల్పించి, రాజకీయ వేధింపులు నిలిపివేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలి, విధి నిర్వహణలో ప్రమాదవశాత్తూ అంగవైకల్యం లేదా మరణం సంభవిస్తే కుటుంబానికి రూ.25 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి, కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి, అర్హత, అనుభవం కలిగిన ఫీల్డ్ అసిస్టెంట్లకు పదోన్నతులు ఇవ్వాలని కోరారు. పక్క గ్రామాల్లో పనిచేసిన పని దినాలను సంబంధిత ఏపియాల్లో కలపాలని, ఎన్ఎంఎస్ భవన్, ఇతర యాప్‌లు వినియోగించేందుకు 5జీ నెట్‌వర్క్‌కు అనుకూలంగా కొత్త మొబైల్ ఫోన్లు, 5జీ సిమ్ కార్డులు ఫీల్డ్ అసిస్టెంట్లకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే కూలీలకు పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని కోరారు. ఈ మేరకు సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని ఐటీడీఏ ఏవోకు అందజేశారు. దీనిపై స్పందించిన ఏవో, సమస్యలన్నింటినీ ఉన్నతాధికారులకు, జిల్లా కలెక్టర్‌కు తెలియజేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ చింతూరు మండల కన్వీనర్ పొడియం లక్ష్మణ్, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ల యూనియన్ జిల్లా కార్యదర్శి కొమరం రామకృష్ణ, ఉపాధ్యక్షులు సీహెచ్ శంకర్, అర్జున్, గంగరాజు, సూరమ్మ, సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ సమస్యలను పరిష్కరించాలి

**విద్యాశాఖ మంత్రి లోకేష్ ని కలిసిన ఎస్ సి .ఎస్ టి ఉపాధ్యాయ సంఘం నాయకులు**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, డిసెంబర్ 19**

రాష్ట్రంలో దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నగర పర్యటనకు వచ్చిన రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ను ఆంధ్రప్రదేశ్ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయుల సంఘం నాయకులు కలిసి వినతి పత్రం అందజేశారు. సంఘం అధ్యక్షుడు ఎం.డి. సత్యనారాయణ రెడ్డి, ఆర్గనైజింగ్ కార్యదర్శి బి.సుబ్బారాయుడు, ప్రధాన కార్యదర్శి ఎ .వెంకటరావు, కే. డానియల్, పి దుర్గారావు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ మేరకు

36 సంవత్సరాలుగా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు సేవలు అందిస్తున్న ఫెడరేషన్ కు స్టాఫ్ కౌన్సిల్లో శాశ్వత సభ్యత్వం కల్పించాలని, జీవో 3 ప్రకారం షెడ్యూల్ ప్రాంతంలోని గిరిజనులను ఆ ప్రాంతంలోనే నియామకాలు చేపట్టాలని కోరారు.

జీవో 342 ప్రకారం ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయులకు సెలవుల్లో శిక్షణ ఇచ్చి ఉద్యోగఉన్నతలు కల్పించాలని,

11వ పిఆర్సి, డిఏ బకాయిలు, పెండింగ్ బిల్లులను చెల్లించాలని, 12వ పిఆర్సి కమిటీని వేయాలని విజ్ఞప్తి చేశారు. 2025 26 సంవత్సరానికి 10వ తరగతి విద్యార్థులను తెలుగు ఇంగ్లీష్ మీడియాలో పబ్లిక్ పరీక్షలు రాసే అవకాశాలు కల్పించాలన్నారు. ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల నుంచి మినహాయించాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని విజ్ఞప్తి చేశారు. తమ ఉద్యోగుల సమస్యలు విన్న విద్యాశాఖ మంత్రి లోకేష్ సానుకూలంగా స్పందించారని అధ్యక్షుడు ఎండి సత్యనారాయణ రెడ్డి తెలిపారు.

## బాల్య వివాహా రహిత దేశానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.

**జగ్గంపేట సి ఐ. వై.ఆర్.కె. శ్రీనివాస్.**




**కిర్లంపూడి, పెన్ పవర్, డిసెంబర్ 19:** బాల్య వివాహరహిత దేశానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని జగ్గంపేట సర్కిల్ ఇన్స్పెక్టర్, వై ఆర్ కె శ్రీనివాస్ పిలుపునిచ్చారు. బాల్య వివాహ్ ముక్త్ భారత్ 100 రోజుల కాంపెయిన్ లో భాగంగా జగ్గంపేట ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో కిర్లంపూడి మండలం బూరుగుపూడిలో సీడీపీఓ, మండల న్యాయ సేవాధికార సంస్థ సంయుక్తంగా స్థానిక జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ లో ఏర్పాటు చేసారు.

ఈ కార్యక్రమానికి వై ఆర్ కె శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మాధవి అధ్యక్షతన బాల్య వివాహ ముక్త భారత్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ,ఎం పూర్ణిమ బాల్య వివాహ ముక్త భారత్ కాంపెయిన్ కార్యక్రమాలు 27 నవంబర్ 2025 నుండి 8 మార్చి 2026 వరకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. బాల్య వివాహ్ రహిత దేశంగా భారత దేశాన్ని తీర్చి దిద్దాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలను విద్యా రంగ సంస్థలలో నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. ఈ కార్యక్రమములో ప్యానల్ లీగల్ అడ్వకేట్ మధుబాబు, డిసిపియు కౌన్సలర్ దుర్గా రాణి, సూపరవైజర్ కరీమున్నిషా అంగన్వాడీ టీచర్లు పారాలీగల్ ప్లీడర్ మడికి రాంబాబు, ప్రధానోపాధ్యాయులు మాధవి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపే పల్స్ పోలియో



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 19:** స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమానికి హాజరు కావాలని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూకు పెద్దాపురం డిప్యూటీ డిఎంహెచ్ ఓ ప్రశాంతి శుక్రవారం ఆహ్వాన పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాకినాడ జిల్లాలో అన్ని పల్స్ పోలియో బూత్ లలోనూ, అన్ని ఆరోగ్య ఉప కేంద్రాల్లో, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో, ఏరియా, జిల్లా ఆసుపత్రి వద్ద పల్స్ పోలియో కార్యక్రమం 2025 నిర్వహిస్తున్నామన్నారు. పోలియో మహమ్మారి నుండి పిల్లలను కాపాడి పోలియో రహిత ఆంధ్ర ప్రదేశ్ గా మార్చాలని ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తుందన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జె.నరసింహ నాయక్, కలెక్టర్ షన్మోహన్ ఆధ్వర్యంలో జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసామన్నారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ చంద్రశేఖర్, తహసీల్దార్ రమేష్, రాజపూడి పీహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ పూజ, డాక్టర్ మురళి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## చింతరేగుపల్లిలోపశువులకుటీకాలు విజయవంతం




**వి.ఆర్.పురం పెన్.పవర్.డిసెంబర్.19:** మండలంలోని చింతరేగుపల్లి,బీట్ పరిధిలోని తుష్టి వారిగూడెం గ్రామంలోశుక్రవారం వి.ఆర్.పురం అట వీశాఖ,పశు సంవర్ధకశాఖ,సిబ్బంది.ఆద్వర్యంలోనూట యాబై పశువులకు టీకాలు వేయించే కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడం జరిగింది.పశుసం వర్ధకశాఖ,కార్యక్రమానికి,ముఖ్య అతిథిగా అటవీ శాఖకుసంబందించిన(ఎఫ్.ఆర్.ఓ)ఎస్.రామకృష్ణ, హాజరైన్నారు.ఈసందర్భంగాఅటవీశాఖకు సంబందిం చిన(ఎఫ్.ఆర్.ఓ) ఎస్.రామకృష్ణ,మాట్లాడుతూ పశు వులఆరోగ్యం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు కీలకమని,పేర్కొన్నారు.అటవీ ప్రాంతాల్లో నివసిస్తూ పశువులను పెంచు కొనే రైతులు తమపశువులఆరోగ్యంపట్ల నిర్లక్ష్యం చేయ కూడదని,రైతులకు సూచించారు. ఈకార్యక్రమంలోపశువుల వైద్యశాల డాక్టర్,రాజేశ్వరి, పశుసంవర్ధకశాఖ,సిబ్బం ది.అటవీశాఖ సిబ్బంది.చిన్నమట్టపల్లి పంచాయితీ సర్పం చ్,పిట్టారామారావు,చిన్నమట్టపల్లి పంచాయితీ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## నూతన వైస్ ఛాన్సలర్ కు అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల అభినందనలు.



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్, డిసెంబర్ 19.** డా. వై .ఎస్ .ఆర్. ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ గా భాధ్యతలు స్వీకరించిన డా కె. ధనుంజయరావు ను ఈ రోజు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యాన విశ్వవిద్యాలయం లోపరిధి లో పనిచేసున్న అవుట్ సోర్సింగ్ మరియు సెక్యూరిటీ ఉద్యోగసంఘ ప్రతినిధులు శ్రీయుతులు శ్రీనివాస్ , రాజు , బాబు, కృష్ణారావు , కుమార్ తదితరులు కలసి అభినందనలు తెలియచేసారు. గత సంవత్సరం లో ఉన్న తమ వేతన సమస్యలు, అక్రమ బదిలీలు విషయాలు పరిశీలించి న్యాయం చేయాలనీ విజ్ఞప్తి చేసారు.

## వైష్ణవాలయాల్లో ఘనంగా ధనుర్మాస పూజలు.



**కె గంగవరం పెన్ పవర్ డిసెంబర్ 19:** కె గంగవరం మండలంలోని వైష్ణవాలయాల్లో ధనుర్మాస పూజలు భక్తిశ్రద్ధలతో ప్రారంభమయ్యాయి. ధనుర్మాసాన్ని పురస్కరించుకుని ఆలయాలు ప్రత్యేక అలంకరణతో సుసిద్ధమయ్యాయి. ఈ సందర్భంగా భక్తులు తెల్లవారుజామునే ఆలయాలకు చేరుకుని స్వామివార్లను దర్శించుకుంటున్నారు. 108 దివ్య క్షేత్రాల నమూనాల ఆలయంగా పేరుగాంచిన కె. గంగవరం మండలం కొత్తకోట రాజగోపాల స్వామి ఆలయం ధనుర్మాస పూజలతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే మండలంలోని కోటిపల్లి సోమేశ్వర స్వామి ఆలయంలోని సిద్ధ జనార్ధన స్వామి ఆలయం,గంగవరంలోని వేణుగోపాల స్వామి ఆలయం,అముజూరులో వేణుగోపాల స్వామి ఆలయం,పామర్రులో పట్టాభిరామ స్వామి ఆలయం,కోటిపల్లి పాత బస్టాండ్‌లోని వెంకటేశ్వర స్వామి ఆలయం తదితర వైష్ణవాలయాల్లో ప్రత్యేక పూజలు ఏర్పాటు చేశారు. ధనుర్మాస కాలంలో నిర్వహించే నవ జనార్ధన ఆలయ యాత్రకు విశేష ప్రాధాన్యం ఉంది. ఈ యాత్రలో భాగంగా మండపేట,జొన్నాడ,ఆలమూరు, కపిలేశ్వపురం,మాచర,కోటిపల్లి,కోరుమిల్లి,మడికి తదితర ప్రాంతాల్లోని ఆలయాలను భక్తులు దర్శించుకుంటూ ధనుర్మాస వ్రతాలు ఆచరిస్తున్నారు. కొన్ని ఆలయాల్లో భక్తుల విరాళాలతో నెల రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి,ప్రతిరోజూ ప్రసాద వితరణ చేస్తున్నారు. ధనుర్మాసం చివరి రోజున గోదాదేవి కల్యాణం ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అర్చకులు తెలిపారు. ఈ కార్యక్రమాలకు భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై ధనుర్మాస మహత్యాన్ని అనుభవిస్తున్నారు.

## ఎమ్మెల్యే నెహ్రూ ప్రజాదర్బార్



**జగ్గంపేట, పెన్ పవర్, డిసెంబర్ 19:** కూటమి ప్రభుత్వం యొక్క ప్రజాపాలనకు దర్పణంగా ప్రజా దర్బార్ కార్యక్రమం నిలుస్తుందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. జగ్గంపేట మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో శుక్రవారం ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండలంలోని అన్ని గ్రామాల నుంచి అశేష సంఖ్యలో ప్రజలు తరలివచ్చి ఎమ్మెల్యేకు వినతులు అందజేశారు. వాటిని పరిశీలించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ పలు సమస్యలను సత్వరమే అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నెహ్రూ మాట్లాడుతూ ప్రజల నుంచి అందిన వినతులను అధికారులు వెంటనే పరిశీలించి, పరిష్కరించాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రతి శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని స్వర్ణాంధ్ర టీం ప్రజా ప్రతినిధులు అధికారులు సమన్వయంతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఈ ప్రజా దర్బార్ లో పలు గ్రామాల్లో విద్యుత్ సంస్థలైనటువంటి లోవోల్టేజ్, డామేజి పోల్స్, విద్యుత్ వైర్ల సమస్యల ను పరిష్కరించాలని, ఇళ్ల స్థలాల కొరకు, హౌసింగ్ లోన్ల కొరకు, దివ్యాంగుల, వృద్ధాప్య పింఛన్ల కొరకు, రోడ్లు, డ్రైనేజీలు, పాఠశాలలకు అదనపు తరగతి గదులు నిర్మించాలని, తదితర సమస్యలపై ప్రజలు ఎమ్మెల్యేకు సుమారు 300 వరకు ఎమ్మెల్యేకి వినతులు అందాయి. ఈ కార్యక్రమంలో అడపా భరత్, ఎంపీపీ అత్తులూరి నాగబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, జీనుమణి బాబు, దేవరపల్లి మూర్తి, పాండ్రంకి రాంబాబు, ఎండిఓ చంద్రశేఖర్, ఎమ్మార్వో రమేష్, స్వర్ణాంధ్ర టీం, మండలంలోని వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమానికి ఎమ్మెల్యే గణబాబుకు ఆహ్వానం



**విశాఖ పశ్చిమ, పెన్ పవర్, డిసెంబర్ 19 :** ఈనెల డిసెంబర్ 26వ తేదీన జరగబోయే స్వర్గీయ వంగవీటి రంగా వర్ధంతి కార్యక్రమానికి ప్రభుత్వ విప్, పశ్చిమ ఎమ్మెల్యే గణబాబుని గోపాలపట్నం కాపు, తెలగ, బలిజ సంక్షేమ సంఘం సభ్యులు ఘనంగా ఆహ్వానించారు. ఈ సందరరేగా సంఘ ప్రతినిధులు మాట్లాడుతూ, సామాజిక న్యాయం, పేదల హక్కుల కోసం అహర్నిశలు కృషి చేసిన వంగవీటి రంగా సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను నేటి తరానికి చేరవేయాలనే ఉద్దేశంతో ప్రతి ఏడాది వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నామని తెలిపారు.

డిసెంబర్ 26న గోపాలపట్నంలో నిర్వహించనున్న ఈ కార్యక్రమంలో రంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడంతో పాటు, ఆయన జీవితం, సేవలు, ఆశయాలపై ప్రసంగాలు నిర్వహించనున్నట్లు సంఘ సభ్యులు తెలిపారు. అలాగే కాపు, తెలగ, బలిజ సంక్షేమానికి ఆయన చేసిన క ృషిని ఈ సందరరేగా గుర్తు చేసుకుంటామని వెల్లడించారు. ప్రభుత్వ విప్ గణబాబు హాజరు ఈ కార్యక్రమానికి మరింత ప్రాధాన్యతను చేకూరుస్తుందని, ఆయన పాల్గొనడం ద్వారా యువతకు ప్రేరణ కలుగుతుందని సంఘ నాయకులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ప్రజలు, అభిమానులు, సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద ఉచిత గ్యాస్ సామగ్రి పంపిణీ.



**ఆలమూరు, పెన్ పవర్, డిసెంబర్ 19:** ప్రధానమంత్రి ఉజ్వల యోజన పథకంలో భాగంగా శుక్రవారం ఆలమూరు మండలంలోని సంధిపూడి గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు ఉచితంగా గ్యాస్ స్టవ్, నిండు సిలిండర్, రెగ్యులేటర్, పైపు, బాండ్లను వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీస్ వారు 22 మందికి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తోట భవాని వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో లబ్ధిదారులకు స్వయంగా సామగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా వెంకట సూర్య హెచ్.పీ గ్యాస్ ఏజెన్సీ అధినేత ఈదల చినబాబు మాట్లాడుతూ, ఉజ్వల యోజన పథకం ద్వారా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి ఉచితంగా గ్యాస్ సిలిండర్ సహా అవసరమైన సామగ్రి అందించబడుతుందని తెలిపారు. గ్యాస్ సామగ్రిని పొందిన లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఈ పథకం తమ కుటుంబ జీవితాల్లో పెద్ద మార్పు తీసుకొస్తుందని పేర్కొన్నారు. మహిళల ముఖాలలో ప్రత్యేకమైన సంతోషం కనిపించగా, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, బండారు శ్రీనివాస్ లకు వారు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ తోలేటి సంతోషి, కూటమి నాయకులు దొడ్డా సుబ్బారావు,నల్లా వెంకన్న, సూరపురెడ్డి పట్టాభి రామయ్య, వాసా కాశీ విశ్వనాథం,తోరాటి ఆంజనేయులు, వార్డు మెంబర్ సిద్దిరెడ్డి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com